బసవపున్నయ్యకు మాతృ వియోగం

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) రామన్నపేట నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రాంత సిపిఐ(ఎం) పార్టీ ఉద్యమ నిర్మాత బొడిగె లక్ష్మయ్య సతీమణి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి, నవతెలంగాణ దినపత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు బొడిగే బసవ పున్నయ్యకు మాతృవియోగం ఏర్పడింది. శనివారం



ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బొడిగె ఉషమ్మ మృతి చెందారు. సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, నాయకులు జోహార్లు అర్పిస్తూ పూల మాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరా మర్శించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ రీజియన్
ఆదివారం | డిసెంబర్ 31,2023 | www.navatelangana.com

జియో (బీపీ) పెట్రోల్ బంక్ ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని బండమీది చందుపట్ల గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన జియో (బీపీ)పెట్రోల్ బంకును శనివారం జియో (బి పి)పెట్రోలు బంక్ యాజమాన్యం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారం భించారు.అనంతరం వారు మాట్లా డుతూ (ఇన్ టెన్షనల్) యాక్టివ్ టెక్నాలజీతో పెట్రోల్, డీజిల్ వాడడం వల్ల ఇంజన్ యొక్క అతి ముఖ్యమైన భాగాలు పదిరెట్ల వరకు శుభ్రంగా ఉంచడంలో సహాయ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంకు నిర్వాహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



తగ్గిన నేరాలు..! పెరిగిన ప్రమాదాలు..

- క్రైమ్‌లో గతేడాదితో పోలిస్తే స్వల్ప హెచ్చుతగ్గులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఇయర్ రౌండప్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2022 క్రైం రేటుతో పోలిస్తే 2023లో స్వల్ప హెచ్చుతగ్గులే కనిపిస్తున్నాయి.దొంగతనాలు, మోసాలు, మర్డర్లు, రేపులు, హత్యాయత్నాలు, వరకట్న వేధింపులు ఆగలేదు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని ఎంతో మంది సామాన్య ప్రజలు మోసపోయారు. మహిళలపై వేధింపులు, భార్యభర్తల మధ్య పంచాయితీ, భూ తగాదాలకు సంబంధించి గ్రీవెన్స్ సెల్కు వందల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. ఆస్తి నేరాలు, దొంగలు ఎత్తుకెళ్లిన సొత్తును రికవరీ చేయడంలో టాస్క్ ఫోర్స్ విఫలమైంది. కేవలం ఆదాయం వచ్చే డ్రంకెన్ డ్రైవ్, ఈ పిటీ కేసులు, ఈ చలానాలపైనే ఫోకస్ పెట్టారు. నల్లగొండ జిల్లాలో ఈ ఏడాదిలో మోటార్ వెహికల్ చట్టం కింద 1,72,796కేసులు నమోదు చేయగా, రూ.6.34 కోట్లు జరిమానా విధించారు. దొంగతనాలు, ఆస్తుల గొడవల్లో పోగొట్టుకు న్న సొత్తును రికవరీ చేయడంలో టాస్క్‌ఫోర్స్ ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. సాండ్, ల్యాండ్, గంజాయి లాంటి కేసులపైనే ఎక్కువ దృష్టి పెట్టింది. 2022లో 513 కేసులకు గాను రూ.5.82 కోట్లు రికవరీ చేయాల్సి ఉండగా కేవలం రూ.2.01 కోట్లు మాత్రమే రికవరీ చేశారు. ఈ ఏడాదిలో 495 కేసులకుగాను రూ.4.24 కోట్లు రికవరీ చేయాల్సి ఉండగా కేవలం రూ.1.35 కోట్లు మాత్రమే రికవరీ చేశారు. ఇక సైబర్ కేసుల విషయానికొస్తే మొత్తం 1059 ఫిర్యాదులు అందితే 276 కేసులు ఫైల్చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలోజాతీయ, రాష్ట్ర రహదారుల మీద స్పీడ్ లేజర్ గన్స్ పెట్టినా ప్రమాదాలు మాత్రం తగ్గలేదు. 2022లో 327 రోడ్డు ప్రమాదాల్లో 344 మంది చనిపో యారు. ఈ ఏడాది 354 ప్రమాదాలు జరిగితే 380 మంది చనిపోయారు. క్షతగాత్రులైన వాళ్లు గతేడాది 719 మంది ఉండగా, ఈ ఏడాది 837 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైవేల మీద మితిమీరిన వేగంతో లేజర్ స్పీడ్ గన్సు చిక్కడంతో 32,502 కేసులు నమోదయ్యాయి. కాగా, జాతీయ, రాష్ట్ర రహదారుల పైన దొంగతనాలకు పాల్పడే 14 గ్యాంగ్ ను పట్టుకుని 65 మంది నిం దితులను అరెస్ట్ చేశారు. 2022లో రాత్రివేళ దొంగతనాలు 135 జరిగితే ఈ ఏడాది 129 జరిగాయి.

2022లో 90 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 88 కేసులు నమోదయ్యాయి. మర్డర్ కేసులు గతేడాది 34 నమోదుకాగా, ఈ ఏడాది 29 నమోదయ్యాయి. మిస్సింగ్ కేసులు 2022లో 456 నమో దుకాగా, ఈ ఏడాది 507కు పెరిగింది. మొత్తంగా తీవ్ర మైన నేరాలు గతేడాది 182 జరిగితే ఈ ఏడాది 132 నమోదయ్యాయి. సాధారణ నేరాలు కిందటేడు 7,692 నమోదుకాగా, ఈ ఏడాది 7,542 కేసులు నమోదయ్యాయి. పోక్సో కేసులు కూడా గతేడాది 632 నమోదైతే, ఈ ఏడాది 714 నమోదయ్యాయి.2022లో ప్రజావాణికి 1490 ఫిర్యాదులు వస్తే ఈ ఏడాది 2.2 70 ఫిర్యాదులు అందాయి. వీటిల్లో అత్యధికంగా భూముల తగాదాలపై 84 3 మంది ఫిర్యాదు చేయగా, వరకట్న వేధింపులు భరించలేక 400 మంది ఫిర్యాదు చేశారు. బ్లాక్ మెయిల్ కంప్లైట్స్ 190, ఫ్యామిలీ గొడవలు 107, హత్యాయత్నం, భౌతిక దాడులకు సంబంధించి 225 ఫిర్యాదులు అందాయి. దీంట్లో 1763 కం ప్లైట్స్ పరిష్కరించగా, ఇంకా 507 పెండింగ్లో ఉన్నాయి. గత సంవత్సరం 2177 కేజీల గంజాయిని స్వాధీన పరుచుకొని 5,44,25,000 రూపాయలను సీజ్ చేశారు. 2023 సంవత్సరం జిల్లాలో 655.212 కేజీల గంజాయిని స్వాధీన పరచుకొని 19మంది నిందితులపై కేసు నమోదు చేసి 1,63,75000 రూపాయలను సీజ్ చేశారు.



ఫైల్(ఫొటో)

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

జిల్లాలో 2022 సంవత్సరంలో 17,584 కేసులు నమోదు చేయగా ఈ సంవత్సరం 15,495 కేసులు నమోదు చేశారు. గత సంవత్సరం కంటే 2023 సంవత్సరంలో నేరాల సంఖ్య తగ్గింది. జిల్లాలో 100 డయల్ ద్వారా 32,147 మంది ఫిర్యాదులు అందాయి. 2022లో 382 రోడ్డు ప్రమాదాలు జరిగితే ఈ సంవత్సరం 367 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మర్డర్ కేసులు నిరుడు 14 నమోదుకాగా, ఈ ఏడాది 12 నమోదయ్యాయి.గత సంవత్సరం మహిళలపై రేప్, అత్యాచారం 56 కేసులు నమోదు కాగా 2023 సంవత్సరంలో 59 కేసులు నమోదు చేశారు.620 మందికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఇచ్చారు.జిల్లాలో2022 సంవత్సరంలో 26 కేసులకుగాను 1583 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోగా ఈ ఏడాది 29 కేసులకుగాను 1781,148 కిలోల గంజాయిని సీజ్ చేశారు.

సూర్యాపేట జిల్లాలో...

2022 సంవత్సరంలో 7100 కేసులు నమోదు చేయగా 2023 సంవత్సరంలో 7123 కేసులు నమోదు చేశారు.2022 సంవత్సరంతో పోలిస్తే 2023 సంవత్సరంలో తీవ్రమైన నేరాలుతగ్గాయి.జిల్లావ్యాప్తంగా 2023 సంలో 11,965 పిర్యాధులు వస్తే 7123 కేసులూ నమోదు చేశారు.మిగిలిన ఫిర్యాదులపై ఎంక్వయిరీ చేస్తున్నారు.జిల్లాలో 33026 డయల్ 100 పిర్యాదులు అందాయి. ఎన్నికల నేపధ్యంలో జిల్లా సరిహద్దులలో 14 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు ఏర్పాటు చేశారు.3.43 కోట్ల రూపాయల నగదు, 50 లక్షల రూపాయల విలువైన గంజాయి, 23 లక్షల రూపాయల విలువైన 4373 లీటర్ల మద్యం, 1.29 కోట్ల రూపాయల విలువైన ఆభరణాలు, రూ.1.11 కోట్ల విలువైన పరికరాలు, దుస్తువులు సీజ్ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గాను 61 కేసులు నమోదు చేశారు. మొత్తం 6.6 కోట్ల రూపాయలు సీట్ చేశారు. 155 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న 3956 మందిని ముందస్తుగా ఆదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు. 460 నాన్ బేలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూట్ చేశారు. ప్రజావాణి కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయం నందు 2023 లో 306 ఫిర్యాదులు తీసుకున్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయసం 6 గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు అన్నారు.శనివారం ఆయన మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడానికి ప్రజల వద్దకు అధికారులు పంపి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు, అధికారులు, పాలకపక్షాల సంబంధంతో పని చేసినప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అరు గ్యారంటీ స్కీంలోనూ ప్రజలు ఆందోళన చెందకుండా జనవరి 6వ తేదీ వరకు తమ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యేగా తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ కుంభ ఉషారాణి, ఎంపీటీసీ నరసింగ నాగమణి, డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్అధ్యక్షులు అనురాధ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.



మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రమాదం

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, మహిళలను కించపరచకుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.31వ తేది రాత్రి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని మద్యం తాగి ఎవరు రోడ్లపైకి రావద్దని పేర్కొన్నారు. న్యూసెన్స్ చేసిన, ప్రజల నుండి పిర్యాదులు వస్తె అలాంటి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యంతాగి వాహనాలు నడపవద్దని, బైక్ రేసింగ్ లు నిర్వహించవద్దని తెలిపారు.ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ డ్రైవ్ చేయడం ప్రమాదము, ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత పై కేసు నమోదు అయితే భవిషత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు రావని తెలిపారు. ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి పొందుటలో సమస్యలు వస్తాయన్నారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరగడం, లాంటి వాటిని ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.మద్యం దుకాణాలు యజమానులు సమయపాలన పాటించాలని కోరారు. ఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణాసంచా పేల్చడం నిషేధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.డిసెంబర్ 31 రోజున దుకాణా యజమానులులు ఫుడ్,డ్రింక్స్‌కు వినియోగదారుల నుండి ఎక్కువగా డబ్బులు వసూళ్ళు చేయకూడదని తెలిపారు.

సాయి బేకరీని తనిఖీచేసిన ఫుడ్ఇన్‌స్పెక్టర్

- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచన
- పలు అనుమానిత ఆహారపు శాంపిల్స్ ల్యాబ్‌కు తరలింపు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నాణ్యత ప్రమాణాలు పాటించకుండా దుర్వాసన వచ్చే పిజ్జా ఇచ్చారని ఓ వినియోగదారుడు శుక్రవారం ఇచ్చిన పిర్యాదు మేరకు శనివారం ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తన సిబ్బందితో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజారు లో గల సాయి బేకరీ లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు తయారు చేసే కిచెన్ లో అపరిశు భ్రంగా ఉందని శుభ్రం చేయించాలని బేకరీ నిర్వాహకులను హెచ్చరించారు. పలు అనుమానిత శాంపిల్స్ ని తీసుకొని ల్యాబ్ కి పంపివ్వడం జరుగుతుందని వాటి రిపోర్టు ఫలితం ఆధారంగా అది కల్తీ అని తేలితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారికి నోటీసులు అందజేసినట్లు ఆమె తెలిపారు. అలాగే ఎవరైనా ఆహారం



కల్తీ చేసినట్లు మా దృష్టికి వస్తే వారి మీద చర్యలు తీసుకుంటామని కల్తీ లేని ఆహారం అందరికి అందించాలని ఆమె సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 12, 13 వ వార్డులలో, మండలంలోని మర్రూరు, చందుపట్ల గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలందరూ ప్రభుత్వ పథకాలకు తమ గ్రామ పంచాయతీలోనే దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారెంటీ ల కింద ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంఘవిద్రోహ శక్తులపై కఠిన చర్యలు

- డీఎస్పీ గిరిబాబు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సమాజంలో ఎంతటి వారైనా సంఘవిద్రోహ శక్తులకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని దేవరకొండ డిఎస్పి గిరిబాబు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి గంజాయి నిందితుల విలేకరుల సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపడుతున్నాడంతో కొండమల్లేపల్లి పట్టణంలో సాగర్ రోడ్ లో శు క్రవారం రాత్రి గుంటూరు జిల్లా మాచర్ల మండలానికి చెందినటువంటి శివ నాగరాజు అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో అతని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా అతను కొండ మల్లేపల్లిలో గంజాయిని విక్రయించేందుకు వచ్చినట్లు చెప్పడంతో వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మరో ముగ్గురు యువకులు అయినటువంటి రమేష్, సిద్ధార్థ ,ఆంజనేయులు అనే యువకులు గంజాయిని కొనుగల్లు చేసేందుకు రావడంతో నలుగురు నిందితులను విచారించి వీరి వద్ద నుంచి 2.6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టుకు హాజరు పర్చనున్నట్లు వార్తలు అనంతరం ఈ గంజాయినికి కొనుగోలు చేసే వారందరినీ కూడా వీలైనంత త్వర పట్టుకొని మరి కొంతమంది నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్ రెడ్డి, నాంపల్లి సిఐ నవీన్ కుమార్ ,కొండమల్లేపల్లి ఎస్సై వీరబాబు ఆయా మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి మంత్రివర్గానికిదక్కిందనీ ఇదిప్రజాపాలన కు దిక్సూచిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఏపి లింగోటం గ్రామంలో "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని మూడవరోజు శనివారం ఆయన పాల్గొని ప్రారంభించారు. గ్రామ సర్పం చ్ నూకల శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండా గోని యాదగిరి గౌడ్, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ కే చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకుల్ను గడ్డం పశుపతి , శివరాం, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు. పాల్గొన్నారు.

శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం

- బూసిరెడ్డి పాండురంగారెడ్డి
- ప్రారంభమైన రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

క్రీడలు,శరీర దృఢత్వా నికి,మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధి లో శనివారం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 6వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ నెట్ బాల్ పోటీలను స్థానిక ఎస్.ఐ సంపత్ గౌడ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం చేసురుతుంది అన్నారు. జిల్లా నెట్ బాల్ క్రీడా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి జనవరి 1 వరకు మూడు రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని 24 జిల్లాల నుండి 600 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొంటారన్నారని ముందుగా ఈ క్రీడా పోటీల నిర్వహణకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి, సీతారాం, పవన్, మర్రిపూడి శ్రీనివాస్, రాజగోపాల్, వి బి ఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు నినన్ వీరిరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా పోటీలను రాష్ట్రస్థాయిలో 600 మంది క్రీడాకారులతో నిర్వహించడం 58 సంవత్సరాల పాఠశాల చరిత్రలోనే ఇదే మొదటిసారని అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొండ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ,తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విక్రమ్ ఆదిత్య రెడ్డి,సెక్రటరీ ఖాజా ఖాన్, నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఎం.అనురాధ, పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్నమ్మ , సిస్టర్ క్లారా, కరస్పాండెంట్ సిస్టర్ బాల ట్రీజ,మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డులో మూడవ రోజు ప్రజా పాలన కొనసాగింది. ఆరు గ్యారంటీ స్కీమ్‌లకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సైదులుగౌడ్ వార్డులోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి పద్మజారాణి, ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, పాశం కృష్ణ, దేశెట్ల బిక్షం, ఆకుల యాదిరెడ్డి, జాజుల గణేశ్‌గౌడ్, గొడుగు లక్ష్మయ్య, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, వీరయ్య, కాసర్ల విష్ణు, మహేశ్, దయాకర్‌రెడ్డి, బద్రి గాలయ్య, కలమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

- దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టకు వచ్చే భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుండడంతో వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో దేవదాయ శాఖ ముందుంటుందని ఆ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం లక్ష్మీ నరసింహ స్వామిని ఆయన దర్శించుకుని భక్తులను పొందుతున్న సౌకర్యాల గురించి అధికారులతో ఆరా తీశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ క్యూలైన్లలో భక్తులకు ఇబ్బందులు ఉన్నాయని గుర్తించామన్నారు.వాటిని పరిష్కరిస్తామన్నారు.కొండపైన భక్తులు కూర్చోవడానికి నిలుచడానికి కూడా స్థలం లేదని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు.టాయిలెట్ల సమస్య పరిష్కారం కూడా త్వరలోనే చేస్తామని వివరించారు.కోతులు ఆలయంలోకి వస్తున్నాయని.రాకుండా నివారిస్తామన్నారు.వెయిటింగ్ హాల్ సమస్య కూడా ఉందని వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు.సెలవుల్లో భక్తుల రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని దానికి తగిన ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఈవో రామకృష్ణారావు అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

- ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- కలెక్టర్ హనుమంతు కే. జెండగే

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అధికారులకు సూచించారు.శనివారం, కలెక్టర్ హనుమంతు కే. జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డిలు యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో నిర్వహించబడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి మల్లాపురంలో నిర్వహించబడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి కౌంటర్లను, దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు, దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు విధానాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు అందచేయాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వలేకపోయిన వారికోసం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఈనెల 6 వ తేదీ వరకు ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలం, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కవిత బాలరాజ్‌గౌడ్, సర్పంచ్ కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య పాల్గొన్నారు.

ముత్తూట్ ఫైనాన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

మండల ప్రజలకు ముత్తూట్ ఫైనాన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ముత్తూట్ ఫైనాన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభించి మాట్లాడారు.ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో జిల్లా కేంద్రానికి వెళ్లకుండా సమీప దూరంలో గల మండల కేంద్రంలోనే తమ అవసరాలను తీర్చుకునేందుకు ఈ ఫైనాన్స్ ఆఫీస్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుబాటులో గల ఫైనాన్స్ ఆఫీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీసర్స్ లక్ష్మీనారాయణ,శ్రీపాద అనిల్ కుమార్,స్థానికులు మారగాని వెంకట్ గౌడ్,పగిళ్ల అశోక్‌రెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు పదోతరగతిలో రాణించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు స్టడీ మెటీరియల్స్‌ను ఉపయోగించుకొని పదవ తరగతిలో రాణించాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆయన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో యువజన సంఘము నాయకులు కొలికపంగు వాసు, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, రామకృష్ణ, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు ఉచితవిద్యుత్ కల్పించాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య, జిల్లా కార్యదర్శి సున్నపోతు సోమయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పేరుకుపోయిన పాత బకాయిలను ప్రభుత్వమే చెల్లించి పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. మన ఊరు- మనబడి కింద ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్స్, వంటగదులు,తరగతిగదులు, వాటర్‌ట్యాంకులకు రూ.లక్షల కొద్ది నిధులు కేటాయించారే తప్ప బాత్రూంలను శుభ్రం చేయుటకు స్కావెంజర్లను నియమించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు.



గ్రామసభను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

- దరఖాస్తుల నమోదులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులకు సూచించారు.శనివారం జిల్లాకేంద్రంలోని 5 వార్డు దురాజ్‌పల్లిలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీల కార్యక్రమం ద్వారా దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన సభల వద్ద హెల్ప్‌డెస్క్‌లు కూడా పెట్టడం జరిగిందని, దరఖాస్తుదారునికి అనుమానం ఉన్న దరఖాస్తు రాయడం ఇబ్బందిగా ఉన్నా హెల్ప్‌డెస్క్ ద్వారా సిబ్బంది సహకారం అందిస్తారన్నారు. దురాజ్‌పల్లిలో క్యూలో ఉన్న వెంకటమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు, అర్హత ఉన్న పథకాలకు అన్నింటికి టిక్ చేయాలని, కరెంటు 200 యూనిట్ల కంటే తక్కువ వాడుతున్న వారు తమ ఇంటి యొక్క కరెంటు బిల్లు నెంబర్ను దరఖాస్తులో రాయాలని వెంకటమ్మకు సూచించారు. అలాగే కౌంటర్‌లో ఉన్న అధికారులు దరఖాస్తులు తీసుకునేటప్పుడు పరిశీలించి వారికి అన్ని పథకాల గురించి తెలపాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అక్కడే ఉన్న సాధారణ కౌంటర్లు రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలన్నారు.సూర్యాపేట జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



'అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-చివ్వెంల

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.శనివారం తహసీల్దార్ టీం సభ్యులు పాండ్యనాయక్‌తండా, రాజుతండా, ఎంపీడీఓ టీం సభ్యులు వాల్యతండా,జగన్‌తండాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాపాలన పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అధికారులకు దరఖాస్తు ఇచ్చిన వెంటనే రశీదును తీసుకోవాలని సూచించారు. పలు కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రంగారావు,ఎంపీడీవో లక్ష్మీ, డీఈ శ్రీనివాస్, సర్పంచులు ధరావత్ భిక్షంనాయక్, బద్రునాయక్, ధరావత్ శిరీష వీరన్న, జ్యోతి,ఎంపీఓ గోపి,ఏపీఓ ఇరుగు నాగయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఏఈ మల్లయ్య ఉపసర్పంచులు లాలూనాయక్, చావలి, దస్రు, ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, సోమని, పఠాన్ సమీర్, శంకర్, వీరన్న పూల పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు మృతి

నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు, విబాలాపురం గ్రామ మాజీ సర్పంచ్ కంకణాల లక్ష్మమ్మ(95) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమట్టిపల్లి సైదులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ1995లో పార్టీ తరుపున సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధి కోసంఎంతో కృషి చేశారన్నారు.కంకణాల లక్ష్మమ్మ కుటుంబం మొదటినుండి పార్టీలో పనిచేస్తూ గ్రామంలో బలోపేతం కోసం కృషి చేశారన్నారు.వీరి మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసంప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులుగుంటగాని ఏసు, నాగం మల్లయ్య, లక్ష్మమ్మ కుమారులు చంద్రయ్య, రాములు, వెంకన్న, శీను, ఆమె మనుమళ్లు బాబు, నగేష్, శివాజీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన 3వ రోజు గ్రామసభలకు పోటెత్తిన జనం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా మండల పరిధిలోని శనివారం మూడవరోజు ఆత్మకూర్, కందగట్ల, తుమ్మలపెన్‌పహాడ్, నెమ్మికల్‌లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామసభ లో పాల్గొన్న వారికి అధికారులు అవగాహన కల్పించారు.అనంతరం దరఖాస్తు పత్రాలు పంపిణీ చేశారు. పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమాలలో ప్రత్యేక అధికారులు వెంకటరెడ్డి, నాగేంద్రశర్మ,ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఎంపీఓ సంజీవ, ఏవో దివ్య, సర్పంచులు వీరారెడ్డి, శేషమ్మ, దావీదు, యల్లాచారి, ఎంపీటీసీలు వెంకన్న, మల్లయ్య, ముత్తయ్య,వెంకటరెడ్డి పంచాయతీ సెక్రెటరీలు హరికృష్ణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ రాఘవేంద్ర'లో న్యూఇయర్ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపకులు పాల్గొని నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో కొత్త వరవడితో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సమీపించాయని పథకం ప్రకారం చదువుకొని మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ సంఘపాక ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల అనేటువంటి వాళ్ళు ఇంటర్మీడియట్ స్థాయి అనేది అత్యున్నతమైనటువంటిదని, మధ్యస్థ స్థాయి కనుక ఎలాంటి అవరోధాలకు గురికాకుండా మంచి ఫలితాలను సాధించి కళాశాలకు మీ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గాదరబోయిన లింగయ్య, శిగ వీరన్న, మోడెపు సురేందర్, పోతరాజు సైదులు,రాపాక శంకర్,జలగం యాకయ్య,చిలుకూరి వేమన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ

- సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాలు కలిగిన పతాకాన్ని ఆయన ఎగరవేశారు.ఈ సందర్భంగా మహాయోధులు భగత్‌సింగ్, అంబేద్కర్,చేగువేరా, జ్యోతిరావు,సావిత్రిబాయిపూలేల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 54 వసంతాల ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం, చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదాలతో పాటు శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం గా ఎస్ఎఫ్ఐ ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు.విద్యార్థి అమరులు ,స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమాజంలో జరుగుతున్న అనేక సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడు తుందన్నారు.విద్యారంగ సమస్యల పరిష్కారంలో నేటి ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మూడేండ్ల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలు రూ.7,200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థులకు పెను శాపంగా మారే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లవినయ్, అక్కినపల్లివినయ్, శివ, కార్తీక్, రాంబాబు, శ్రీకర్, జలంధర్, గోపి, అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ తీర్పు అంతిమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

లోక్‌అదాలత్‌లో వెలవరించిన తీర్పుపై అప్పీలు చేసుకునే అవకాశం లేదని సీనియర్ సివిల్ జడ్జి జట్ట శ్యాం కుమార్ అన్నారు శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు లోక్ అదారతులు కేసుల పరిష్కారం వల్ల వాది ప్రతివాదులు విజయం సాధించినట్లు అవుతుందన్నారు లో కదా కేసులను పరిష్కరించుకొని ప్రశాంతమైనటువంటి వాతా వరణంలో జీవించవచ్చు అన్నారు ఎటువంటి ఖర్చు ఉండదన్నారు న్యాయవాదులు లోక్ అదాలత్ గురించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి కేసులు పరిష్కరించుకునేలా లోక్‌అదాలత్ యొక్క గొప్పతనాన్ని గురించి కక్షిదారులకు తెలియ జేయాలన్నారు సివిల్ క్రిమినల్ కేసులు మరియు జరిమానాలను ప్రభుత్వానికి కట్టించిన తెలిపారు ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి కాల్వ శ్రీనివాసరావు ఏజీపి వి జి కె మూర్తి కుక్కాడపు బాలకృష్ణ కాలువ శ్రీనివాసరావు రమణారెడ్డి ఎమ్మెస్ రాఘవరావు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎస్వి విద్యాసంస్థల్లో గతంలో పనిచేసిన ఆంజనేయ చారి గత రెండు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబానికి ఎస్వి విద్యాసంస్థల చైర్మన్ సైదేశ్వర్ రావు 50వేల రూపాయల ఆర్థిక సహాయం శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయ చారి ఎస్వీ కాలేజీలో ఉద్యోగం మాని వేసిన తరువాత వారి అన్న దగ్గర పని నేర్చుకుంటూ ఉంటూ రెండు సంవత్సరాల క్రితం మరణించినారు ఆంజనేయచారికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యస్ వి విద్యాసంస్థల పనిచేసి సమయంలో ఒక కుటుంబ సభ్యునిగా మా అందరితో కలిసిమెలిసి ఉన్న అనుభంధాన్ని మర్చిపోలేక మానవతా దృక్పథంతో ఆంజనేయచారీ భార్య పిల్లలు కుటుంబ సభ్యులకు యస్ వి విద్యాసంస్థల తరుపున 50 వేల రూపాయలు ఆర్థికసహయం చెక్కును అందజేసినట్టు తెలిపారు. అంతేకాకుండా వారి ఇద్దరి పిల్లలకు యస్వివిద్యాసంస్థలతరుపున ప్రైమరీనుండి డిగ్రీవరకు ఫ్రీ చదువులు చదివిస్తానని ముత్తినేని సైదేశ్వర్ రావు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలోని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి అని రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాబాబు మాదిగ అన్నారు. శనివారం పట్టణ కమిటీని గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా సోమపంగు రవికుమార్ మాదిగ,ఉపాధ్యక్షులుగా కలకొండ శ్రీను(యర్ర శీను) కుడుముల శ్రీను ప్రధాన కార్యదర్శిగా కాంపాటి. రామకృష్ణ ను నియమిస్తూ చింతా బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో గ్రామ, గ్రామాన కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశల్లోనే ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. లేనిపక్షంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డప్పు కొట్టే, చెప్పులు కుట్టే మాదిగలకు ప్రభుత్వం 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్ల సుందర్ బాబు,గుండె పంగు రమేష్, బొల్లిపోగు స్వామి, సోమపంగు రంగయ్య,మాతంగి శ్రీను, కిషోర్, రాజా, సుందర్ రావు, ఏసు పదం,సురేష్, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-పాలకవీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో ప్రజా పాలన సందర్భంగా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందకట్ల ఆనంద ప్రకాష్ ఆధ్వర్యంలో గుండెబోయిన గూడెం ఆర్ టి సి బస్సు పునరుద్ధరించాలని తాసిల్దార్ శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం మిర్యాలగూడ డిపో, సూర్యాపేట డిపో నుండి బొత్తలపాలెం మీదుగా, గుండెబోయిన గూడెం మేరకు బస్సు సౌకర్యం ఉండేది అన్నారు. ఆదాయం రావడంలేదని బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారని, ఫలితంగా గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. బొత్తల పాలెం మీదుగా గుండెబోయిన గూడెం వరకు బస్సును మూడు ట్రిప్పులు వేయాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం జిల్లా ఆఫీసులకు ప్రజలు వెళ్తుంటారని, సౌకర్యార్థం సూర్యాపేట నుండి దర్గా వరకు బొత్తలపాలెం పాలెం మీదుగా గుండెబోయిన గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకునే విధంగా రవాణా సౌకర్యం కల్పించే విధంగా బస్సును నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డే సైదయ్య కందకట్ల భానుమతి, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, అందే రాజు మహిళలు పాల్గొన్నారు.



ప్రజాపాలనతో ఇందిరమ్మ రాజ్యస్థాపన

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడంతో పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబాలకు ఆరు గ్యారెంటీల పథకం అందించుట కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని రావులపల్లి, మానాపురంతండాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేరుస్తామని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసి చూపమన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వ సూచనల మేరకు గ్రామ సభల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి నేరుగా లబ్దిదారులకు ఆరు గారెంటీల ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందించనున్నట్లు తెలిపారు .ఈనెల 28 నుండి దరఖాస్తులను వచ్చే నెల ఆరో తారీకు వరకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.ఈ పథకాలపై ఎవరు ఆందోళన చెందవద్దని పథకాల అమలులో దళారీలకు,పైరవీలకు ఆస్కారం లేకుండా లబ్దిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు,మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్,రేట్నేని శ్రీనివాస్,అజయ్, కొండరాజు,ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు.సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామంలో శనివారం ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతూ కులమత రాజకీయాలకి అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ప్రజా పాలన సభలు నిర్వహిస్తున్నా మన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు ఆరు గ్యారంటీలు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్రామంలోఅర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారెంటీల కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ,జెడ్పిటిసి జీడి బిక్షం, ,వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ రమేష్‌నాయుడు, అగ్రికల్చర్ ఆఫీసర్ జాన్మియా, ఎస్సై సాయిరాం, హెల్త్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ టీచర్లు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో నిర్వహించిన ప్రజా పాలన , అభయాస్తం కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎంపీడీవో ఇందిరకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని, నూతనకల్ నుండి చిల్పకుంట్ల మీదిగా సంగెం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలని, రైతులందరికీ రైతుబంధు డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీం లను అర్హులైన పేదలందరికీ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీను, బత్తుల సోమయ్య, కూసు సైదులు, తోట్ల లింగయ్య,గజ్జల కృష్ణారెడ్డి,, బాలగాని సోమయ్య, కుసు బాలకృష్ణ, తొట్ల హరీష్, ఎల్లంల నరేష్, ఊసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా బసవయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

కిసాన్ సెల్ నియేజక వర్గ అధ్యక్షుడిగా మాతంగి బసవయ్యని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ నియమించారు ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతులమీదుగా నియమాక పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కార్యదర్శి కె యల్ ఎన్ ప్రసాద్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

"ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభయాసం 6 గ్యారంటీ పథకాలను సద్విని చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో .నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆరు గ్యారెంటీ లు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, కార్యదర్శి లింగయ్య, స్పెషల్ ఆఫీసర్ పాషా, సబ్ ఇంజనీర్ గిరిబాబు,ఉప సర్పంచ్ శనగారపు. సుశీల సత్తయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతలపాలెం

రోడ్డుపై ఆగి వున్న లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని దొండపాడు రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గంజి శ్రీనివాస రావు(48) తండ్రి జానయ్య, గ్రామం రఘునాథపాలెం, మటంపల్లి మండలం. దొండపాడులో తన సొంతపని ముగించుకుని వస్తుండగా రోడ్డుపై ఆగిఉన్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తన సోదరుడు వెంకటేశ్వర్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



రాజకీయంపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రతిఒక్కరూ రాజకీయంపై అవగాహన కలిగి ఉండాలని త్రివేణి హైస్కూల్ కరస్పాండెంట్ హరి అన్నారు.శనివారం జిల్లాకేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో గల త్రివేణి హైస్కూల్‌లో ఆ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజకీయంపై అవగాహన కల్పించేందుకు మాక్ ఎన్నికలు నిర్వహించి ఆయన మాట్లాడారు. నేటి రోజుల్లో యువత రాజకీయం లో రాణించేందుకుఅవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచి రాజకీయ అనుభవం, పోలింగ్ నిర్వహణ, ఓటు వేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.తనూజ,సూరజ్‌కుమార్, లక్ష్మీకాంత్,వీరన్న, జితేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులందరికీ ఉచిత బస్‌పాసులివ్వాలి'

నవతెలంగాణ- తిరుమలగిరి

విద్యార్థులందరికీ ఉచిత బస్‌పాసులివ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యకుడు పోలేబోయిన కిరణ్ డిమాండ్‌చేశారు.శనివారం మండలకేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కాలేజీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేసి, లింగ బేధం లేకుండా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇచ్చి, విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు జక్కుల సుధాకర్, లింగస్వామి, సమీర్, యశ్వంత్, సందేశ్, అను సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి

ఆదివారం | డిసెంబర్ 31, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు ఎస్ఎఫ్ఐ వినతి



నవతెలంగాణ-వలిగొండ

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పదేండ్ల కింద నిర్మించిన రిక్వెస్ట్ బస్టాండ్., వలిగొండ పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న బాలికల గురుకుల హాస్టల్ వలిగొండ మండలకేంద్రానికి మార్చి సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి కార్యదర్శి వేముల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో వినతిపత్రం అందజేశారు

ప్రజాపాలన దరఖాస్తులకు ఆధార్‌కార్డు సరిపోతుంది

- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రజా పాలన దరఖాస్తులకు ఆధార్ నెంబర్ మాత్రమే సరిపోతుందని, ఎలాంటి ఆధార్ అప్డేషన్, ఈకేవైసీ అవసరం లేదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తులు జీరాక్స్ సెంటర్లలో, మీసేవ సెంటర్లలో కాని అమ్మినట్లయితే కఠినచర్యలు తీసుకోబడునని ఆయన హెచ్చరించారు. ప్రజాపాలన దరఖాస్తులు ప్రభుత్వమే సరఫరా చేస్తున్నదని, స్థానికంగా ఉండే పంచాయతీ సెక్రెటరీ లేదా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ద్వారా సప్లై చేయబడుతుందని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులకు జత చేయడం కోసం ప్రజలు ఆధార్ అప్డేషన్, ఈకేవైసీ గురించి మీసేవ సెంటర్లకు వెళుతున్నారని, ప్రస్తుతానికి ఆధార్ నెంబర్ మాత్రమే సరిపోతుందని, ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రజలకు నేరుగా సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరిరూరల్

ప్రజల ముంగిటిలోనే, ప్రజల మధ్యకు వచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ప్రజాపాలన మూడవ రోజు భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో, వలిగొండ గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ముందుగా ప్రజా పాలన కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియజేసే ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రభుత్వ ఏర్పాటుతోటే ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు.పదేళ్లలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగ భృతి అమలు జరుగలేదని, కానీ ఈ ప్రభుత్వం చెప్పినవి కూడా చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడగానే రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు.కుటుంబానికి మహిళే ఆధారమని, అలాంటి మహిళకు ఇబ్బంది లేకుండా ప్రాధాన్యతనివ్వాలనే ఉచిత బస్సు ప్రయాణం అందించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకుంటారని, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జీరాక్సులు, ఒక ఫొటో దరఖాస్తుకు జోడించాలన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి సాగునీరు, రోడ్లు, వైద్యం, ఆర్‌డబ్ల్యూఎస్. శాఖల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, పనులను ప్రారంభించుకుంటామని తెలిపారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖల మంత్రులు మన ఉమ్మడి జిల్లాకు చెందిన వారేనని, అన్ని పనులు చేపడతామని మూసీ క్రింద 60 వేల ఎకరాలు సాగు అవుతుందన్నారు. మూసీ కాలువల మరమ్మతులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని, బునాదిగాని కాలువపై ప్రత్యేక శ్రద్ధ పెడతామని, వందలకోట్ల రూపాయలనిధులతో కాలువల పనులు చేపడతామని, అవసరమైన చోట కాలువల మీద బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని తెలిపారు. రోడ్ల వెడల్పు, మరమ్మతులు చేపడతామని, చిట్యాల రోడ్డును 4 లైన్ల రోడ్డుగా చేస్తామని, మూసీ బ్రిడ్జికి మరమ్మతులు చేపడతామని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడం, వలిగొండ రైల్వే స్టేషన్ రోడ్డు కూడా మరమ్మతులు చేయడం జరుగుతుందని, వలిగొండలో ఆస్పత్రిని కూడా పూర్తి చేసుకుంటామన్నారు.భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి అభయ హస్తం పథకం క్రింద 5 గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తు ఫారమ్ ఏ విధంగా పూర్తి చేయాలో వివరించారు. దరఖాస్తును నింపలేని వారి కోసం హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే జనవరి 6 వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటుతో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఆ తరువాత కూడా ఎవరైనా దరఖాస్తు ఇవ్వలేకపోతే ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు ఇవ్వొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సుబ్బులు బీరు మల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, అనాజిపురం సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్,వలిగొండ ఎంపీపీ నూతి రమేశ్‌రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ, మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, వైస్‌ఎంపీపీ ఉమ, గ్రామ సర్పంచ్ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు భాగ్యమ్మ, రమేశ్, యశోద పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ: సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన మూడవ రోజు వలిగొండ గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత ప్రజా పాలన కార్యక్రమ ఉద్దేశాన్ని తెలియజేసే ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రభుత్వ ఏర్పాటుతోటే ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు. గత పదేళ్లలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగ భృతి అమలు జరుగలేదని, కానీ ఈ ప్రభుత్వం చెప్పినవి కూడా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ, మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి,ఎంపీడీఓ గీతారెడ్డి, వైస్‌ఎంపీపీ ఉమ, గ్రామ సర్పంచ్ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు భాగ్యమ్మ, రమేశ్, యశోద పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

నవతెలంగాణ-బీబీనగర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందజేయకుండా బి ఆర్ ఎస్ కార్యకర్తలకు అర్హత లేని వారికి తమ కార్యాలయంలో కూర్చొని సంక్షేపథకాలు ఇవ్వడం వల్లనే బిఆర్ఎస్ పార్టీకి, ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను నేడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రజా సంక్షేమ పథకాలు అందచేయాలని కోరారు. రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, మూసి జల కాలుష్య నివారణ, గ్రామాల లింకు రోడ్ల, విషయంలో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం కోసం తగిన ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎరుకల బిక్షపతి, కందడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎల్లంలా సత్యనారాయణ, ఎస్ డి ఉమర్, రేసు రామచంద్ర రెడ్డి, బాల బోయిన జంగయ్యలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు విడుదలచేయాలి-ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-చౌటుప్పల్



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాజ్‌పెరియార్ డిమాండ్‌చేశారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండావిష్కరించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, సాతిరి మనోజ్, నాయకులు వివేకానంద, శివతేజ, ఇందిరా ప్రియదర్శిని, శ్రీనురెడ్డి, దినేశ్, హాసిని, శ్రావణ్, వెంకట్, సాగర్, అవంతిక పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం కోరారు.ఆలేరు పట్టణంలో శనివారం పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాల విజయవంతం కొరకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులు నింపే క్రమంలో తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగిడి ఉప్పలయ్య, ఎగిడి అబ్బులు,పాము అనిత, దడిగ అనిల్, బోగ సంతోష్, మాచర్ల నర్సింహులు, అంగన్వాడీ టీచర్ ఫాతిమా, మంగళంపల్లి నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాజపేట: రాజంపేట మండలంలోని నరసాపురం నిమిలా దూది వెంకటాపురం గ్రామాల్లో శనివారం కొనసాగింది. అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వెంకటాపురం గ్రామంలో మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే ఆకస్మికంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు దరఖాస్తులను పరిశీలించారు. రేషన్ కార్డు, పెన్షన్లు రైతు భరోసా సబ్సిడీ గ్యాస్ వంటి ఆరు గ్యారెంటీ స్కీముల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించారు ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి ప్రత్యేక అధికారి అనురాధ తెలిపారు. నర్సాపూర్ నుండి 253, బూరుగుపల్లి నుండి 167, నమిలే నుండి 687 ,దూది వెంకటాపూర్ నుండి 387 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగిర్తి గోపిరెడ్డి ఎంపిటిసి మౌనిక, మేకల మమత, ఎంపిటిసి మేక రాజిరెడ్డి, వస్పరి ధనలక్ష్మి ఎంపీటీసీ స్వరూప, ఎమ్మార్వో దామోదర్ యాదవ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ,వ్యవసాయ అధికారి మాధవి, ఎలక్ట్రిసిటీ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ ఏఈ పూర్ణచంద్రరావు , డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవీవో దినకర్ పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ బరిలో చింతల

నవతెలంగాణ-భువనగిరి



రానున్న ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నియోజ కవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం భువనగిరిలో ఆయన విలేకరుల తో మాట్లాడారు భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ కొత్తగా ఏర్పాటు అయినప్పుడు 2009లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భువనగిరి ఎంపీగా పోటీ చేయమని అడిగారని, నేను వదులుకోవడం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో టికెట్ ఆశించిన సమయంలో రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పిలిపించి మాట్లాడడం జరిగిందన్నారు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. రాష్ట్రంలో ఆశించిన ఫలితాలు రాకపోవడం బాధాకరమన్నారు. 2024 సంవత్సరంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరుతున్నట్టు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ మొత్తంలో కేడర్, పరిచయాలు ఉన్నాయన్నారు.గెలిచే అవకాశం ఉందన్నారు.ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అండగా నిలుస్తున్న తనకు బీఆర్ఎస్ అధిష్టానం సీటు కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకులు కుతాడి సురేష్ పాల్గొన్నారు.

చిన్నకొండూరులో బ్యాగులు, పాదరక్షలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు శనివారం దివీస్ ఆధ్వర్యంలో డాక్టర్ జయంత్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా దివిస్ లేబరేటరీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పాదరక్షలు 207 మంది పిల్లలకు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు బక్క శ్రీనివాస్, నగేష్,సాయికృష్ణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా సమస్యల పరిష్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

లోక్ అదాలత్ ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతుందని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు .ఆలేరు పట్టణంలో శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జడ్జి సూర సుమలత మాట్లాడుతూ రాజీమార్గం రాజ మార్గమని సూచించారు క్షణికావేశంలో పెట్టిన కేసులకు సంభందించిన వాటిని కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, న్యాయవాదులు సీస శ్రీనివాస్, గొట్టిపాముల సాయి కృష్ణ, పోశెట్టి,రవికుమార్ యాదగిరిగుట్ట సీఐలు సురేందర్‌రెడ్డి, రమేష్, ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను, రాజా పేట, మోటకొండూరు ఎస్ఐలు, సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలకేంద్రానికి చెందిన ఎర్రగోకుల బాల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ నమిలే కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, కర్ణాకర్, కిష్టయ్య, రాజనర్సు, ఉప్పలయ్య కిష్టయ్య, హరిబాబు, నాని, అశోక్, భద్రయ్య నవీన్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-అడ్డగూడూరు



2024-25 విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.రూప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023- 24 విద్యా సంవత్సరంలో నాల్గోతరగతి చదివి ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో తెలుగు, ఇంగ్లీష్ మీడి యంలో నిర్వహిస్తారని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ప్రవేశపరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని, జనవరి 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహిస్తారని తెలియజేశారు .

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు.శనివారం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో ఇటీవల అనారోగ్యం కారణంగా సయ్యద్ యాకూబ్ మృతి చెందారు.వారి కుటుంబాన్ని పాపట్ల నరహరి పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌యాదవ్, గౌటి సదానందం, మోత్కుపల్లి భిక్షపతి, మోత్కుపల్లి భాస్కర్, బూడిదస్వామి, బూడిదరాజు, షేక్ నజీర్, సయ్యద్ యూనిస్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తులకు రెండు రోజులు సెలవు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలో నేడు రేపు అభయహస్తం దరఖాస్తులకు సెలవు ఉంటుందని చౌటుప్పల్ ఎంపీడీవో బి.సందీప్ కుమార్ తెలిపారు.నేడు ఆదివారం జనవరి ఒకటో తేది సోమవారం ప్రభుత్వ సెలవు దినంగా ఉందని ఆయన చెప్పారు.యధావిధిగా తిరిగి రెండో తేది మంగళవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

ధాన్యం సేకరణ పై రాష్ట్ర పౌరసరపాల శాఖ మంత్రి సమీక్ష

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్రంలో వానాకాలం ధాన్యం సేకరణ, మిల్లర్ల నుండి సిఎంఆర్ బియ్యం సేకరణ జరుగుతున్న తీరుపై శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. సీఎంఆర్ బాయిల్డ్ బియ్యం సేకరణ, బియ్యం డెలివరీలో మిల్లర్లకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించి వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా పౌర సరఫరాల యంత్రాంగం బాయిల్డ్ బియ్యం సేకరణపై దృష్టి సారించాలని, సీఎంఆర్ బియ్యం సేకరణ వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కర్‌రావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.గోపికృష్ణ, పౌర సరఫరాల అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌లో చేసిన సూచనల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు జిల్లా మిల్లర్లను సమావేశపరిచి సీఎంఆర్ బాయిల్డ్ బియ్యం సేకరణపై ఆదేశాలు జారీ చేశారు.



తజా టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

స్థానిక బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన తజా టిఫిన్ సెంటర్‌ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈహోటల్‌లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయన్నారు.హోటల్‌లో నీట్‌నెస్, టిఫిన్‌లో ఉపయోగించే సామగ్రి నాణ్యంగా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, సతీష్‌కుమార్, క్రాంతిరెడ్డి, తాంగెల్లపల్లి రవికుమార్, అవైస్ చిస్తీ, మజర్, వెంకటేష్, చిక్కుల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి



దేశంలో, రాష్ట్రంలో విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు.శనివారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆయన ఆవిష్కరించారు.భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. 1970లో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో నలుగురు పేద విద్యార్థులతో ఆవిర్భవించిందన్నారు. దేశమంతటా 50 లక్షల సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని వివరించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో దేశంలో నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే సంఘం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. అందువల్లనే సెంట్రల్ యూనివర్సిటీలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాముని ప్రణయ్, బంగారు సాయి తేజ, కల్వకుంట్ల ప్రేమ్ కుమార్, గడ్డం సాయి ప్రకాష్, మేదల సాయికిరణ్, వర్షిని స్వప్న, హారిక లహరిక, వైష్ణవి, హేమశ్రీ, మాధవి పాల్గొన్నారు.

2న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలో ఈనెల 2వ తేదీన ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ విజయోత్సవ ర్యాలీ , అభినందన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ గౌడ్ కోరారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల నాయకులు ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, బాలరాజ్‌గౌడ్, నగేష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీతాల వీరయ్య, బక్కయ్య , కేదార్ గౌడ్, ఐరేని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొంతం అండాలమ్మ జంగారెడ్డి జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో వృద్ధులకు వితంతువులకు కొంత భాస్కర్‌రెడ్డి శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు.కొంతం అండాలమ్మ జంగారెడ్డి జ్ఞాపకార్థంగా మనువడు కొంత భాస్కర్‌రెడ్డి మానవతా దృక్పథంతో ఊరికి ఏదో ఒక సేవ చేయాలని ఉద్దేశంతో చలికి ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు, వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరికి ఏ సమస్య ఉన్న ముందుండి మీ కొడుకుగా సేవలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంతం నర్సింహారెడ్డిలలిత, ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, బత్తుల శ్రీహరి,గునుగంటి వెంకటేష్,కొంతం శ్రీనివాస్‌రెడ్డి,బత్తుల సింహాచలం,ఫక్కీరు శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ భార్గవ్,కొంతం బుచ్చిరెడ్డి,జాల మల్లేష్ యాదవ్,ఐతరాజు లింగస్వామి,ఊదరి శ్రీనివాస్, కిరణ్‌కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పసుపునూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పసుపునూరి నాగభూషణం అమ్మ పసుపునూరు సత్యలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి స్థానిక గంజు మార్కెట్‌లో ఉన్న ఇంటి వద్దకు వెళ్లి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తపరిచారు.ఆ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ ఆహ్వాన సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, పసుపునూరి నాగభూషణం, పసుపునూరి మనోహర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభయ హస్తం పేదలనేస్తం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో మూడోరోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజారంజక పాలనను అందిస్తుందన్నారు..నిరుపేదలు రేషన్ కార్డు లేని వారు ఎవరైనా సరే ప్రతి ఒక్కరు అభయహస్తం పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,ఎంపీటీసీ పందుల శ్రీశైలం, సర్పంచ్ కొర్పూరి సైదులు,పల్లె మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మాన తేదీని ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మున్సిపాలిటీ చైర్మెన్,వైస్‌చైర్మెన్ పదవులపై అసమ్మతి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన తేదీని ప్రకటించాలని కోరుతూ 31 మంది కౌన్సిలర్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా 31 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోసం సంతకాలు చేశారు.16 మంది బీఆర్ఎస్,9 మంది కాంగ్రెస్,6 మంది బీజేపీ కౌన్సిలర్లు ఈ అవిశ్వాస తీర్మాన తేదీని ప్రకటించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. భువనగిరి ప్రజల గౌరవప్రదమైన నిర్ణయం మేరకే ఈ తీర్మానం కోరుతున్నామన్నారు. తమ వినతి మేరకు త్వరత గతిన అవిశ్వాస తీర్మాణ తేదీని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ప్రమోద్‌కుమార్, కొత్తశెట్టి వెంకటేశ్వర్లు, ఈరపాక నరసింహ, భగత్ కౌన్సిలర్లు ఉన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన ఏటీడబ్ల్యూఓ



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లోని పలు వసతి గృహాలను దేవరకొండ ఏటిడబ్ల్యూఓ లక్ష్మారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రం లోని ఆశ్రమ పాఠశాల గిరిజన వసతి గృహం, చలకుర్తి గిరిజన వసతి గృహం, ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహం, నాగార్జున సాగర్ నార్తు బీసీ బాలుర వసతి గృహాలను పరిశీలించారు. తరగతి గదులు, భోజనహాలు వంటగదులు, పరిశీలించి విద్యార్థులును వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణతోపాటు భోజనం అందించే బాధ్యత వార్డెన్లదేనని పేర్కొన్నారు. భోజనానికి సంబంధించిన రోజువారీ మెనూ సూచిక పాటించాలని సిబ్బందికి సూచించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన తెలిపారు. ఈయన వెంట వార్డెన్లు బాలకృష్ణ, సంధ్యరాణి, రమేష్ ఉన్నారు.

వృద్ధాప్యంలో డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-మిర్యాలగూడ



వృద్ధాప్యంలో కూడ డాక్టరేట్ పట్టాను మిర్యాలగూడ పట్టణం విశ్రాంత అధ్యాపకుడు అందుకున్నాడు. ఈ నెల 28న హైదరాబాద్‌లో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 25 స్నాతకోత్సవంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన విశ్రాంత జూనియర్ లెక్చరర్ మొహమ్మద్ ఇస్మాయిల్ హిందీ సాహిత్యంలో ముస్లిం జీవన్ అనే అంశంపై హిందీ విభాగంలో విశ్వవిద్యాలయం హిందీ విభాగ అధిపతి షకీలాఖానం పర్యవేక్షణలో పరిశోధనవ్యాసం మూడేళ్ల కష్టపడి సమర్పించారు. గత జూన్ 23న ఆవ్యాసానికి డాక్టరేట్ అవార్డు ప్రకటించారు. డాక్టరేట్ పట్టాను విశ్వవిద్యాలయం ఉపకులపతి కె సీతారామారావు అధ్యక్షతన స్నాతకోత్సవంలో యుజిసి చైర్మెన్ ఎం జగ్దిష్‌కుమార్‌తో ఇస్మాయిల్ అందుకున్నారు. ఈ సందర్భంగా చదువుకు వృద్ధాప్యం, పేదరికం అడ్డు కాబోదన్నారు. లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగితే సుసాధ్యమన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ నమోదు సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. శనివారం తిప్పర్తి మండలం గడ్డి కొండారం,వెంకటాద్రి పాలెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమును ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల తో మాట్లాడి దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు.దరఖాస్తులు రిజిస్టర్ లలో ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తు కు తప్పని సరిగా రసీదు అంద చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం 5 గ్యారంటీ కార్యక్రమం ద్వారా లబ్ది పొంద టానికి దరఖాస్తు లో అన్ని వివరాలు సరిగ్గా నింపాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి



ఆర్థిక సాయం, అమరవీరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం కోసం అమరవీరుల పేరు, అమరులైన సంవత్సరం, ఎఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికెట్ వివరాలు నమోదు చేయాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారైతే సంబంధిత ఎఫ్ఐఆర్ నెంబర్,జైలు కు వెళ్లిన చో జైలు పేరు,స్థలం,శిక్ష సంబంధిత వివరాలు నమోదు చేయాలని అన్నారు.గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతినెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కోసం నెలసరి విద్యుత్ వినియోగం యూనిట్ ల సంఖ్య, గృహ వినియోగ విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్య వివరాలు నమోదు చేయాలని తెలిపారు. చేయూత పథకం కింద నెలకు 4 వేల రూ.లు పింఛన్ కు వృద్యాప, గీత కార్మికులు, డయాలసిస్ బాధితులు బీడీ కార్మికుల జీవన భృతి, ఒంటరి మహిళ జీవన భృతి, వితంతు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, ఫైలేరియా బాధితులు, బీడీ టేకే దారు జీవన భృతి కోసం ఆయా బాక్సులలో ఎదురుగా టిక్ చేయాలని, దివ్యాంగులు 6 వేల రూ.లు పింఛన్ పొందేందుకు దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ నెంబర్ నమోదు చేయాలని,ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వారైతే దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు. దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడం తో పాటు వారికి సహకారాన్ని అందించాలని సూచించారు. దరఖాస్తు కేంద్రాల వద్ద దివ్యాంగులు వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని,షామియానా,త్రాగు నీరు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు దరఖాస్తులు అందు బాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీఓ రవి,పంచాయతీ రాజ్ ఈ ఈ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ కార్మికులకు ఇంటి స్థలం, ఇళ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



రాష్ట్రంలో పవర్లూమ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక కోటా ద్వారా 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య తెలిపారు. శనివారం తెలంగాణ పవర్లుం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ ఏరియా కమిటీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య రాష్ట్రవ్యాప్తంగా పవర్లూమ్ కార్మికులు లక్ష మంది పైగా ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ శాఖలకు ఉపయోగపడే వస్త్రాలన్నింటిని రాష్ట్రంలో కార్మికుల చేత చేయించి ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. టెక్స్టైల్ అపరల్ పార్క్ నిర్మాణం వెంటనే పూర్తిచేసి ఉపాధి కల్పించాలని, పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. త్రిఫ్ట్ పథకాన్ని చేనేత కార్మికుల తరహాలో పవర్లూమ్ కార్మికులకు కూడా డబుల్ డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. పద్మనగర్ ఏరియా అధ్యక్షుడు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మనగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య కోశాధికారి వై అంజనేయులు, షేక్ జానీ సురేష్ ,గంజి చంద్రయ్య వెంకన్న, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న జిట్ట నగేశ్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ ఎల్ఎల్‌బి పూర్తి చేసి, శనివారం న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్ పొందినట్లు తెలిపారు. హైద్రాబాద్‌లోని హైకోర్టు ఆవరణలో గల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ లో శనివారం నాడు నగేష్ న్యాయవాది గా ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్, గుర్తింపు కార్డు పొందడం జరిగింది.విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, విలేకరి గా పనిచేసి, చిట్యాల మండల పరిషత్ మెంబర్ గా, సర్పంచ్ గా సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్న నగేష్ బి.ఏ, యల్ యల్ బి పూర్తి చేసి న్యాయవాది గా ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్ పొందటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రాజకీయ రంగంతో పాటు,వివిధ రంగాల్లో పని చేసే కార్మికులకు, ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించి, శుభాకాంక్షలు తెలుపటం పట్ల నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

రిమాండ్ ముద్దాయి మృతిపై బహిరంగ విచారణ

నవతెలంగాణ- దేవరకొండ

రిమాండ్ ముద్దాయి మరణంపై జనవరి 9వ తేదీన బహిరంగ విచారణ జరపనున్నట్లు దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు శనివారం ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామానికి చెందిన ఇస్రాది వెంకటయ్య(34) రిమాండ్ ముద్దాయి నెంబర్(258) తేదీ 17 ఏప్రిల్2021 మరణించినాడు. ఇతనిపై క్రైమ్ నెంబర్1/2013 కేసు నమోదు అయింది. మేజి స్టీరియల్ విచారణ అధికారిగా దేవరకొండ ఆర్డిఓ నియమించినందున జనవరి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్డీవో కార్యాలయంలో విచారణ జరపనున్నట్లు తెలిపారు. వెంకటయ్య మృతిపై ఏమైనా సమాచారం చెప్పదలుచుకున్నచో ఆర్డిఓ కార్యాలయంలో హాజరై సమాచారం ఇవ్వాలని కోరారు.

సదరం షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సదరం శిబిరాల స్లాట్ బుకింగ్ షెడ్యూల్ ను విడుదల చేసినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు సమీపంలోని మీసేవ సెంటర్లలో రూ. 35 చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకుని రసీదులో తెలిపిన రోజున నల్లగొండలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సదరము కార్యాలయం వద్ద వైకల్య నిర్ధారణ పరీక్షకు హాజరు కావాలని పేర్కొన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నియోజకవర్గాల దివ్యాంగులకు 2024 జనవరి 5, 8, 20, 24, 30వ తేదీలలో, బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మతలు గల వారికి జనవరి 2న, కంటి రుగ్మత ఉన్నవారికి జనవరి 3న, వినికిడిలోపం ఉన్నవారికి జనవరి 11వ తేదీన పరీక్షల నిర్వహిస్తారని తెలిపారు. మునుగోడు, నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గం మండలంలోని దివ్యాంగులకు జనవరి 6, 19, 22, 29, 31, తేదీలలో బుద్ధిమాంద్యం మానసిక రుగ్మతలు ఉన్నవారికి జనవరి 16న, కంటి రుగ్మతలు ఉన్నవారికి జనవరి 17న, వినిగిడి లోపల ఉన్న వారికి జనవరి 18వ తేదీన పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

ఉపకారవేతనాల దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24 కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థుల ఉపకార వేతనాల (పోస్టుమట్రిక్) మంజూరు కోసం దరఖాస్తు గడువును జనవరి 31వ తేదీ వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎల్. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

రాజకీయాలకతీతంగా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చింతపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలులో రాజకీయాలకు అతీతంగా, దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని తాసిల్దార్ శంషుద్దీన్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడు, వర్కాల, వెంకటం పేట, తీదేడు, రాయిని గూడెం తదితర గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల దరఖాస్తులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, నాయిబ్రహ్మ సంఘం జిల్లా నాయకులు నెల కంటి కృష్ణయ్య, ఆర్ ఐ యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి వంశీ, చింతపల్లి, ఏ ఎస్ ఓ వివో ఏలు చైతన్యవిజయ, బీజేపీ రాష్ట్ర నాయకులు గుర్రం. వెంకట్ రమణ,మాజీ సర్పంచ్ జంగయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ మండల వైస్ ఎంపీపీ జిల్లాపల్లి పరమేష్ శనివారం రోడ్లు, భవనాలు సినిమాటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఇటీవలే ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఖననం చేసిన మృత దేహానికి పోస్టుమార్టం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లి గ్రామానికి చెందిన బత్తుల మాధవి భర్త కాషయ్య పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు తన కూతురు వర్షిత వయసు.20 సంవత్సరాలు ను అదే గ్రామానికి చెందిన మర్రి లక్ష్మయ్య తో సుమారు 9 నెలల క్రితం వివాహం జరిపించినారు. మృతురాలు తన భర్త లక్ష్మయ్యతో కలిసి నానక్ రామ్ గూడా లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. తేదీ.26.12.2023 నా రాత్రి సమయములో మృతురాలు తాను అద్దె ఉంటున్న ఇంట్లో అనుమానస్పదంగా ఉరి వేసుకొని చనిపోగా మృతురాలి కుటుంబ సభ్యులు మృతురాలి శవాన్ని బాల్నేపల్లి గ్రామానికి తీసుకొచ్చి వారి వ్యవసాయ భూమిలో ఖననం చేసినారు. తన కూతురి మరణం పై అనుమానం ఉన్నదని పిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేశామని సీఐ సత్యనారాయణ తెలిపారు . కేసు దర్యాప్తులో భాగంగా శనివారం సీఐ యం. సత్యనారాయణ పర్యవేక్షణలో, అడవిదేవులపల్లి యస్. ఐ హరిబాబు, తాసిల్దార్ సురేష్ కుమారు,మృతురాలి శవాన్ని వెలికి తీసి పంచనామా జరుపగా నల్గొండ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ కృష్ణమూర్తి మరియు వారి సిబ్బంది మృతురాలి శవానికి పోస్టుమార్టంనిర్వహించారు.



అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కట్టంగూర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల కింద సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం స్పష్టం చేశారు. మండల పరిధిలోని అయిటిపాముల, ఈదులూరు గ్రామాలలో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. అధికారం చేపట్టిన మర్నాడు మహాలక్ష్మి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించామని, రైతులందరికీ రైతుబంధు కింద ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డు ఉన్నవారితో పాటు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని, రేషన్ కార్డుల కోసం కూడా దరఖాస్తులు అందించవచ్చునని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేపట్టి ఏ ఒక్క అర్హత కలిగిన కుటుంబానికి అన్యాయం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీటీసీ, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల నోడల్ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, ఎంపీడీవో పోరెల్ల సునీత, సర్పంచ్ లు అయితగోని నారాయణ,బెజవాడ సరోజన ఎంపీటీసీలు నల్లమాద వీరమ్మ, బెల్లి మహాలక్ష్మి, తవిడ బోయిన భవాని, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఐటిపాముల గ్రామంలో 1650 దరఖాస్తులు ఈదులూరు గ్రామంలో 765 దరఖాస్తులు రాగా మండల వ్యాప్తంగా నేటి వరకు 365 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సునీత తెలిపారు.



ప్రతి పేదవాని దరఖాస్తులను స్వీకరిస్తాం:ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు గాను ప్రతి పేదవాని దగ్గర నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందినప్పుడే మా ఆశయం నెరవేరుతుందన్నారు. అందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జనవరి 6వరకు కొనసాగుతున్నందున ఎవరూ అధైర్యపడకుండా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్‌కార్డు లేని వారు సైతం పథకాలకు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్‌రావు, మెప్మా పీడీ కరుణాకర్, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, గుంజ చంద్రకశ్రీ నివాస్, గంధం రామకృష్ణ, కోడిరెక్క ఇంద్రకుమార్, బక్కయ్య, అబ్దుల్లా, విష్ణు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నాంపల్లి

ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మండల ప్రజలను కోరారు. శనివారం నాంపల్లి మండలంలోని రేవల్లి గ్రామంలో ఆయన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరి, నెమిళ్ళ గూడెం, దామెర గ్రామాలలో కొనసాగిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు తుమ్మలపల్లి హర్షిత గోపాల్ రెడ్డి, ఏరెడ్ల సంజీవరెడ్డి, ఏరెడ్ల మంజుల నారాయణరెడ్డి, దామెర యాదగిరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. శేషు కుమార్, తహసిల్దార్ జి. దేవ సింగ్, పి ఆర్ ఏ ఈ సతీష్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రం, డిప్యూటీ తాసిల్దార్ ఇస్సాక్, ఏపిఎం సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి, ఆర్ ఐ దయాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సంధ్య, అశోక్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ అలర్ట్

- వేడుకలపై పోలీసుల నజర్
- ప్రశాంతంగా జరుపుకొందామని పిలుపు

నవతెలంగాణ-నల్గొండటౌన్

న్యూఇయర్ వేడుకలు ఉమ్మడి జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేలా పోలీస్ యంత్రాంగం నడుం బిగించింది. న్యూఇయర్ వేడుకల్లో ఎలాంటి అప్రశుతులు, ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు చేపడుతున్నది. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రజలంతా సామరస్య పూర్వకంగా వేడుకల్లో భాగస్వాములు కావాలని సూచిస్తోంది. న్యూఇయర్ వేడుకల్లో మద్యం షాపులు, బార్లు, రెస్టారెంట్లు నిర్ణీత సమయపాలనను విధిగా పాటించేలా ఆదేశాలిచ్చారు. ఈ నెల 31న రాత్రి 10గంటల నుంచి విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. వేడుకల్లో మద్యం సేవించాక రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ లాంటి వాటిని అడ్డుకోవడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు. అందుకే రోడ్లపై పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయనున్నట్లు పోలీస్ శాఖ ప్రకటించింది.

సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ...

పైగా సీసీ కెమెరాల ద్వారాను రోడ్లపై ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా యువత ట్రిబుల్ డ్రైవింగ్‌తో ర్యాష్‌గా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్నారు. ఇలా పట్టుబడితే వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వాహనాన్ని సైతం సీజ్ చేయనున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు బైండోవర్ లాంటి చట్టపరమైన చర్యలకు ఆదేశాలిచ్చారు. ఇక ముఖ్య కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు నిరంతరం క్షేత్రస్థాయిలో కన్నేసి ఉండనున్నారు. ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరగడం, మహిళల పట్ల



అసభ్య ప్రవర్తించడం లాంటివి వాటిపై వీరు ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. యువతపై తల్లిదండ్రులు సైతం ఓ కన్నేసి ఉంచాలని, మద్యం ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

డీజేలకు అనుమతి లేదు

వేడుకల్లో ఆర్కెస్ట్రా, డీజేలు, మైకులు పెట్టి పెద్ద సౌండ్స్ సిస్టంలకు అనుమతి ఇవ్వడం లేదు. బాణసంచా కాల్చడానికి సైతం పోలీసులు నో చెబుతున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇక న్యూఇయర్‌ను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు, హొటళ్లు, బేకరీ, స్వీట్ షాపుల యజమానులు అధిక ధరలకు విక్రయాలు చేయకూడాదని స్పష్టం చేస్తున్నారు. ఈనెల 31న రాత్రి వేడుకలు ప్రజలంతా ప్రశాంతంగా జరుపుకోవడమే తమ లక్ష్యమని పోలీసులు ప్రకటించారు. వేడుకులను సంతోషంగా జరుపుకోవడానికి ప్రజలంతా సహకరిస్తూ కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత మితిమీరి వ్యవహరించి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. న్యూఇయర్ వేడుకల్లో అన్ని ప్రధానమైన కూడళ్లతో పాటు, రహదారులపైనా నిఘా కొనసాగుతుంది.

ట్రస్మాకి యానాల ప్రభాకర్‌రెడ్డి రాజీనామా

నవతెలంగాణ-నల్గొండటౌన్



ట్రస్మా సంఘానికి జిల్లా గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్న యానాల ప్రభాకర్‌రెడ్డి తన పదవికి సంఘానికి శనివారం రాజీనామా చేశారు. గత 30 సంవత్సరాల నుండి ట్రస్మాలో కొనసాగుతూ వివిధ బాధ్యతలలో సమర్థవంతంగా పనిచేయడానికి సహకరించిన ప్రతి వ్యవహర్తకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ఉపాధ్యాయ సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, ప్రజా సంఘాలకు, పత్రికా విలేకరులకు, ట్రస్మా సంఘ నాయకులు ఇతర సిబ్బందికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా పాఠశాల నిర్వహిస్తూ, ట్రస్మ సంఘ బాధ్యతలతో, నిస్వార్థంగా, రాజకీయ లబ్ధి ఆశించకుండా, వ్యాపార కోణం లేకుండా పనిచేశాడు. ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే మనస్ఫూర్తిగా క్షమించాలని తెలిపారు. కొన్ని కారణాలవల్ల ట్రస్మా సంఘానికి రాజీనామా చేస్తూ, ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇక ముందుకూడా ఇదే సహకారాన్ని అందించాలని కోరారు. అనుకోని సంఘటన ద్వారా కీర్తిశేషులు అయినటువంటి వ్యవహారాలకు, ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయ సహకారాలు,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 500 రోజులు ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే, విగ్రహాలకు పూలమాలలు వేసి సదస్సులు నిర్వహించి రానున్న తరాలకు అవగాహన కల్పించడం, మహాత్మా గాంధీ వేషధారణలో నల్లగొండ జిల్లాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, డిసిఈబిలో ప్రాతినిధ్యం, 10 సంవత్సరాలకు గుర్తింపు కొరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. ట్రస్మా సంఘం ద్వారా ఇప్పటివరకు సేవలందించడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన యొక్క రాజీనామాను రాష్ట్ర బాధ్యులు ఆమోదించాలని కోరారు.

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు కావ్య
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నల్గొండటౌన్

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం గా ఎస్ఎఫ్ఐ ప్రఖ్యాతికావించిందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కావ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల లోఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు కలిగిన పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా మహా యోధులు భగత్ సింగ్ అంబేద్కర్ చేగువేరా జ్యోతిరావు మరియు సావిత్రి భాయ్ పూలే ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. 54 వసంతాల ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం, చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదాలతో శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య మాధవి, దేవి పాల్గొన్నారు.



తిరుమలగిరి సాగర్: విద్యార్థులు సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నాగార్జున సాగర్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాల గల జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమ సమాజ నిర్మాణానికి ఈ దేశ స్వతంత్రానికై లౌకిక దేశంగా ఏర్పడడానికి తమ ప్రాణాలు లెక్కచేయకుండా విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన అమరవీరులను తలుచుకొని నేటి తరం యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వాళ్ళ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి, బ్రమ్మం, ధనుష్, సంపత్, శివ నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతపల్లి

హైదరాబాద్ నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గుంటూరు జిల్లాకు చెందిన కందుల మురళీకృష్ణ (30) జెస్సి అనే ఓ మహిళతో కలిసి హైదరాబాద్ నుండి శుక్రవారం స్కూటీ వాహనంపై గుంటూరు వెళుతుండగా మార్గమధ్యలో వింజమూరు సమీపంలో స్కూటీ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మామ గంగయ్య ఫిర్యాదు మేరకు కేసము చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ యానాల చంద్ర రెడ్డి తెలిపారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలి

- డీఆర్‌డీఏ పీడీ కాళిందిని



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు దరఖాస్తులను స్వీకరించి రశీదులను అందచేయాలని డీఆర్‌డీఏ పీడీ కాళిందిని అన్నారు. శనివారం మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయికి ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 29న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన మల్లంఖంబ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 14,17 సంవత్సరాల విభాగంలో కె.అక్షిత, కె.చిత్రాక్షి, ఎం.సహస్ర, ఎం.లోహిత, బాలుర విభాగంలో ఎస్. హేమంత్, ఎస్.శ్రీహర్ష ఎంపికయ్యారు. జనవరి 7 నుండి 12 వరకు ఉజ్జయినిలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. శనివారం పాఠశాల ఆవరణలో పాఠశాల ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, అంజయ్య, గోపాల్, కిరణ్, పీఈటీ సుమతి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలి

- సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లులపై చర్యలు తప్పవు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వానాకాలం, యాసంగి 2022-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ తో కలిసి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎంఆర్ డెలివరీ చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. బాయిల్డ్ బియ్యం టార్గెట్ వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

మిల్లులను తనిఖీలు చేయాలి: ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మిల్లర్ లు, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ డిఎం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-చింతలపాలెం

లిఫ్టుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఈ రమేష్ బాబు గారికి రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలం పరిధిలోని శివగంగా లిఫ్ట్ ఎత్తిపోతల పథకం కు కోటి 13 లక్షలు రూపాయలు మోటార్ల రిపేర్ కు, అన్ని లీకేజీలకు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని, కోటి 13 లక్షల రూపాయలు ఉన్నాకానీ లిఫ్ట్ పరిధిలోని కొందరు దాతలు, రైతులు చందాలేసుకొని శివగంగా లిఫ్ట్ ను నడిపించుకోవడం జరుగుతుందని, ఆ సమస్యల గురించి ఎస్ఈ రమేష్ బాబు గారిని కలిసి మా రైతుల సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దానికి వారు స్పందించి శివగంగా లిఫ్ట్ సమస్యలు ఎన్ని ఉన్నా కానీ ఆ సమస్యలు మొత్తం రేపు ఉదయం 11 గంటలకు వచ్చి పరిశీలించి, ఆ సమస్యను పరిష్కారం చేస్తానని మా రైతులందరికీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండలం రైతు జేఏసీ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి, కాకునూరి వెంకటరెడ్డి, కొప్పుల రవీందర్ రెడ్డి కర్నాటి విజయలక్ష్మి గజ్జల విజయసింహారెడ్డి, పల్లా శ్రీను, వీరంరెడ్డి నరేందర్ రెడ్డి, దొండపాటి సంజీవరెడ్డి, ఎస్కే అబ్దుల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జెల్లా కుశలవ

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ బిసి యువజన సంక్షేమం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నకిరేకల్ పట్టణానికి చెందిన జెల్లా కుశలవ నియమితులయ్యారు. శనివారం తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. కుశలవ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి ధ్యేయంగా కృషి చేస్తానన్నారు బీసీల అభివృద్ధి కోసం కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్ట రాజు, ప్రతినిధులు పోగుల సైదులు, కొత్త లింగస్వామి, కంభంపాటి బిక్షపతి, శివరామకృష్ణ, సురేష్ తదితరులున్నారు.

కేసులరాజీతో సమయం, డబ్బు ఆదా

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కోర్టులో జాతీయలోక్ అదాలత్ ను నల్గొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నల్గొండ వ్యాప్తంగా గల అన్ని కోర్ట్ ల ప్రాంగణలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాజికి అర్హమైన కేసులను కక్షి దారులు పరిష్కరించుకోని తమ విలువైన సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి, మొదట అదనపు జిల్లా జడ్జి బి. తిరుపతి, ఫ్యామిలీ జడ్జ్ డి. దుర్గాప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. రఘుపతి, కార్యదర్శి జే. రవికుమార్, న్యాయవాదులు, పోలీసుల యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.



4.87 కోట్ల నష్టపరహారం చెల్లించిన బీమా కంపెనీలు..

ఈ జాతీయలో లోక్ అదాలత్ లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సివిల్, క్రిమినల్ 19209 కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు బిఎస్ఎన్ఎల్, ఎలక్ట్రిసిటీ 943, మోటార్ వెహికల్ కేసులు 109 కేసులు పరిష్కారమయ్యాయి. బీమా కంపెనీలు రూ. 4,87,61,900 నష్టపరిహారంగా అందజేశారు.

రశీదులు అందజేయాలి : అదనపు కలెక్టర్ ప్రియాంక



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించిన అనంతరం దరఖాస్తుదారులకు రశీదులు అందచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మూడవరోజు శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి వివిధ గ్రామాల నుండి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి ప్రతిరోజు వివిధ గ్రామాల కార్యదర్శుల ద్వారా వచ్చిన దరఖాస్తులను భద్రపరిచిన విధానాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 29 గ్రామపంచాయతీలకు గాను రెండు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ విభాగం 15 గ్రామ పంచాయతీలు మరో క్లస్టర్ విభాగానికి 14 గ్రామపంచాయతీలుగా చేసి ఎంపీడీవో ఆఫీసులో ఒక క్లస్టర్ నుండి వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ కార్యాలయంలో మరో క్లస్టర్ నుంచి వచ్చిన దరఖాస్తులను భద్రపరచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, తహశీల్దార్ మండడి మహేందర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ప్రోగ్రాం ప్రత్యేక అధికారి రమేష్, ఏపీఓ రవి, ఏపిఎం అజయ్ నాయక్, ఏవో కృష్ణ సందీప్, ఆర్ఐ స్వప్న, సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, ఎంపీటీసీ కొండేటి పవన్, ఉప సర్పంచ్ పేర్ల లింగయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భువనగిరి మున్సిపల్ ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్లపై అవిశ్వాస తీర్మానం

- 35 మంది కౌన్సిలర్లు 31 మంది సంతకాలు
- అవిశ్వాస తీర్మానపత్రం అడిషనల్ కలెక్టర్‌కు అందజేసిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్ ఛైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,వైస్‌ఛైర్మెన్ చింతల కిష్టయ్యపై అవిశ్వాస తీర్మానాన్ని 31 మంది కౌన్సిలర్ల సంతకాలతో వారు కలెక్టరేట్‌లోని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి శనివారం సమర్పించారు. భువనగిరి మున్సిపాలిటీ లో 35 మంది కౌన్సిలర్లు ఉండగా, తీర్మానంపై సంతకాలు చేసిన వారిలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు 16 , కాంగ్రెస్ కౌన్సిలర్లు 9,బీజేపీ కౌన్సిలర్లు ఆరుగురు ఉన్నారు. మిగిలిన కౌన్సిలర్లు అవిశ్వాసానికి దూరంగా ఉన్నారు.

పార్టీలకతీతంగా అవిశ్వాసం?

భువనగిరి మున్సిపల్ ఛైర్మెన్,వైస్‌ఛైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాలని గతేడాది కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా ప్రయత్నించారు. వారు కోర్టు వెళ్లడం, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అవిశ్వాసం నోటీసులు అమలుకు నోచుకోలేదు.కాగా నేడు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా మెజారిటీ సభ్యులు పార్టీలకతీతంగా అవిశ్వాసం నోటీసులు అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఛైర్మెన్ ఆంజనేయులు, వైస్‌ఛైర్మెన్ కిష్టయ్య ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా అవిశ్వాసం పెడుతున్నట్లు వెల్లడించారు.గతేడాది ఫిబ్రవరిలో ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌పై అవిశ్వాసం నోటీసు ఇచ్చామని, దానిపై వారు కోర్టుకు వెళ్ళినా న్యాయం మా పక్షానే నిలిచిందని గుర్తు చేశారు. మేమిచ్చిన అవిశ్వాసం నోటీసు ఆధారంగా వెంటనే కౌన్సిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తేదీని అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.వారు అనుసరిస్తున్న విధానాలు భువనగిరి కౌన్సిలర్‌ల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 19 మంది కౌన్సిలర్ల సంతకాలతో అవిశ్వాసం నోటీసు ఇచ్చామని, ఇప్పుడు 31 మంది సంతకాలతో అవిశ్వాసం నోటీస్ ఇచ్చామని, వారి స్వంత పార్టీ వారు అవిశ్వాసానికిమద్దతు పలుకుతున్నామన్నారు.

అవిశ్వాసం ఎందుకు?

భువనగిరి మున్సిపల్ ఛైర్మెన్ ఆంజనేయులు, వైస్‌ఛైర్మెన్ చింతల కిష్టయ్యపై అవిశ్వాసం కౌన్సిలర్లు ఎందుకు పెట్టారని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు సంవత్సర కాలపరిమితే ఉన్నప్పటికీ కౌన్సిలర్లు ఈ విధంగా అవిశ్వాస తీర్మానం పెట్టడంపై పలు అనుమానాలు ఉన్నాయి.ఛైర్మెన్,వైస్‌ఛైర్మెన్‌ఇద్దరూ బీఆర్ఎస్ వారే. కాంగ్రెస్,బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టడం, ప్రతిపక్ష వ్యక్తులు అధికారంలోకి రావడం కోసమని అనుకోవచ్చు కానీ సొంత పార్టీ వాళ్లే అవిశ్వాసం పెట్టడంపై అందులో ప్రస్తుత ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యేలు దీనిపై చర్చించకపోవడంపై చర్చనీయాంశమైంది.పార్టీని ఖాతర్ చేయని నాయకులపై బీఆర్ఎస్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌లోని 16 మంది కౌన్సిలర్లు పదిమందికి రాబోయే ఎన్నికల్లో తిరిగి కౌన్సిలర్ సీటు కేటాయించి అవకాశాలు లేవు. దీంతో వారు ప్రస్తుతఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్ నుంచి డిమాండ్ పెట్టి తమ సీటు కోసం ఒకవైపు మరోవైపు డబ్బులు డిమాండ్ చేయవచ్చని అంచనా వేసినట్లు సమాచారం. ఈ రెండు కూడా సాధ్యం కాలేదు. దీంతో పిల్లి ఎలుక ఆట సిద్ధంగా పది రోజులుగా అవిశ్వాసంపై వెనుక,ముందు అయ్యారు.ఎట్టకేలకు శనివారం అడిషనల్ కలెక్టర్‌కు 31 మంది సంతకాలు చేసి అవిశ్వాస నోటీసుపత్రం అందజేశారు. అవిశ్వాసం తీర్మానం వెనుక రూ.లక్షలు చేతులు మారే అవకాశాలు ఉన్నాయి.

చిల్లంకల్లంగా నకిరేకల్ నియోజకవర్గం

- అన్ని శంకుస్థాపనలే... అభివృద్ధి అంతంత మాత్రమే
- ఎమ్మెల్యే వేముల వీరేశం
- ఘనంగా విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-రామన్నపేట

ఉన్న భవనాలన్నిటిని కూల్చివేసి కొత్త భవనాలు నిర్మించకుండా నకిరేకల్ నియోజకవర్గాన్ని చిల్లం కల్లం చేశారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవర్యాలీ నిర్వమించారు.. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు నిధులు లేకుండా, ప్రోసిడింగ్స్ లేకుండా అనేక కుల సంఘాల భవనాల నిర్మాణాలకు కొబ్బరికాయ శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఒకటేనని నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించాలని, అన్ని ప్రాంతాల అభివృద్ధి చేయాలని ఆయన తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణలో ఒక్క బలిదానం కూడా ఉండొద్దని ఉద్దేశంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, అయినప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఆరోపించారు.నియోజకవర్గ కేంద్రాన్ని తీసుకురావడానికి మంత్రి వెంకట్‌రెడ్డి, ఉత్తమకుమార్ రెడ్డిలతో కలిసి ప్రయత్నం చేయడమే కాకుండా అవసరమైతే పోరాటం కూడా చేస్తానన్నారు.ధర్మారెడ్డిపల్లి కాలువపై సమీక్ష సమావేశం ఏడుగురు మంత్రులతో నిర్వహించామని, త్వరలో కాల్వ పూర్తి చేసి సాగునీరు అందించే బాధ్యత నాదేనన్నారు. ఆస్పత్రి స్థాయి కూడా వందపడకలకు పెంచడానికి కృషి చేస్తానన్నారు. గత ఎమ్మెల్యే ప్రాంతాల అభివృద్ధికి ఎంత మాత్రం చిత్తశుద్ధి చూపలేదని, క్రమశిక్షణ లేకుండా, కమిట్మెంట్ లేకుండా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీలు గొరిగే నరసింహ, మొహమద్ రెహాన్, మాడూరి జ్యోతి రామచంద్రరావు, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, జింకల ప్రభాకర్, మందడి ప్రభాకర్‌రెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, గాదె శోభారాణి, ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, సాల్వేర్ లింగం, గుత్తా నర్సింహారెడ్డి, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ కీలకమైందని, ఆ దశలో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజి ఛైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజి వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం వెళ్లేందుకు ఇంటర్మీడియట్ కోర్స్ కీలకమని, ఈ దశలో విద్యార్థి చేసే కృషి, ఉన్నత స్థానాలకు ఎదగాలనే పట్టుదల వారిని జీవితంలో ఏ స్థానంలో స్థిర పడాలో నిర్ణయిస్తుందన్నారు. కోదాడ ప్రాంతం లో విద్యార్థులకు నగరాలలోని కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యా బోధన తో పాటు అక్కడి మాదిరిగా సౌకర్యాలు కల్పించేందుకు ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజి ను స్థాపించినట్లు తెలిపారు. తమ ప్రయత్నానికి విద్యార్థులు కూడా సహకరించి, కాలేజ్ లో సౌకర్యాలను వినియోగించుకొని రానున్న పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వర రావు, ప్రిన్సిపల్ వేణుగోపాల్, పలువురు లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు



నవతెలంగాణ-కోదాడరూరల్

పేదలందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఏమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం 17వ వార్డ్ ప్రజల నుండి స్థానిక కౌన్సిలర్ బత్తినేని. హనుమంత రావు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించి దరఖాస్తు ఫారంపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోసూర్యానారాయణ, కమిషనర్ వెంకటేశ్వర నాయక్,దాదావలి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి..

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ను వంద పడకల వైద్యశాల గా యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి అని ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాల గా అప్ గ్రేడ్ పై స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరావు,ఆర్డీవో సూర్యనారాయణ ల తో శనివారం సమీక్షించారు. ఒక సంవత్సరం లోపు ప్రభుత్వ వైద్యశాల 100 పడకల వైద్యశాలగా అవసరమైన అన్ని వసతులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆర్ డి ఓ ను ఆమె ఆదేశించారు. సంబంధిత నిర్మాణ పనులకు కార్యాచరణను యుద్ధ ప్రాతి పదికన సిద్ధం చేయాలని ఆదేశించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ, తదితరులు ఉన్నారు.

దరఖాస్తులలో తప్పులు దొర్లకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తుకు చేసుకునే దరఖాస్తుదారులు, దరఖాస్తు ఫారాలలో పూరించేటప్పుడు (పొరపాటు జరగకుండా) తప్పులు దొరలకుండా చూసుకోవాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు అన్నారు. శనివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో, ఆలేరు మున్సిపాలిటీ 4 వార్డులో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాలలో కౌంటర్ల వారిగా దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని, వారికి ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ అనూరాధ, తహశీలుదారు వెంకటరెడ్డి, ఎండిఓ జాన ప్రకాశ్ రావు, సర్పంచ్ లక్ష్మి ప్రసాదరెడ్డి, ఎంపీఓ ఎం ఏ సలీం, ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వి.శంకరయ్య మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, 4 వార్డు కౌన్సిలర్ జి.సమంతారెడ్డి, నాయకులు గాదె సోమిరెడ్డి, బండ వీరమల్లయ్య, రాజబోయ్న కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం



నవతెలంగాణ-కోదాడరూరల్

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నా కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పిడిఎం కోర్టు నందు 2,016ఏడియమ్ కోర్టు నందు2,184 కేసులు లోకాదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. 2,89,930 రూపాయలు ఫైన్ అమౌంట్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి నాగార్జునరావు, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, డీఎస్పీ ప్రకాష్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియమాకానికి దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ డివిజన్‌లో గల మండలాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను నడుపుటకు డీలర్ల నియామకం కోసం ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్లగొండ ఆర్డీవో రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు తో పాటు విద్యార్హత, కులము, ప్రాంతీయ ధ్రువీకరణ పత్రము గెజిటెడ్ అధికారిచే అటస్టేట్ చేయించి 3 కలర్ ఫోటోలతో జతచేసి జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 5:00 లోపు ఆర్డీవో కార్యాలయం నల్లగొండలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ. 250 గా నిర్ధారించబడిందని తెలిపారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి (ఓసి), తాళ్లవెళముల(బిసి), వేంబావి (ఓసి), కనగల్ మండలానికి సంబంధించి తుర్కపల్లి (జనరల్), లచ్చుగూడెం (బిసి), కట్టంగూరు మండలానికి సంబంధించి ఈదులూరు (ఓసి), నారగూడెం (బిసి), పామన గుండ్ల (బిసి), ఎర్రసానిగూడెం (ఓసి), కేతేపల్లికి సంబంధించి ఇనుపాముల (ఎస్సీ), నకిరేకల్ కు సంబంధించి చందుపట్ల (ఓసి), తాటికల్ (ఎస్టి), నల్లగొండకు సంబంధించి పానగల్ (ఎస్టీ మహిళ), నార్కట్పల్లికి సంబంధించి చెరువుగట్టు (ఓసి), శాలిగౌరారం మండలానికి సంబంధించి అంబారీపేట (బిసి), ఊట్కూరు(ఎస్సీ), ఉప్పలంచ (బిసి), తిప్పర్తి మండలానికి సంబంధించి అనిశెట్టి దుప్పలపల్లి(బిసి), రామలింగాలగూడెం (బిసి), రాజుపేట(బిసి) లలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు దరఖాస్తు కోరుతున్నట్లు తెలిపారు. పరీక్ష ఆధారంగా డీలర్ల ఎంపిక ఉంటుందని 80 మార్కులతో రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ పై జనవరి 12వ తేదీ నాడు ఉదయం 11 గంటలకు ఆర్డిఓ కార్యాలయం నల్గొండ నందు రాత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత హాల్ టికెట్ ను జనవరి 11వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు తీసుకోవాలని తెలిపారు. మరింత సమాచారాన్ని సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయం నోటీసు బోర్డు, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, డీఎస్ఓ కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచినట్లు తెలిపారు.

జర్నలిస్టులకు ప్రభుత్వం తీపికబురు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రవాణా, రావనేతర ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు శనివారం తీపి కబురు అందించింది.రాష్ట్రంలోని రవాణా, రవానేతర ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టుల కోసం రూ.5 లక్షల కవరేజీతో సామాజిక భద్రత పథకం అమలు కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాద బీమా ప్రీమియం మొత్తం ఖర్చు రూ. 5 లక్షల పథకం కింద కవర్ చేయబడిన లబ్ధిదారుడికి ప్రమాద బీమా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇటీవలే రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రవాణా, రవానేతర ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు సామాజిక భద్రత పథకాన్ని అమలు చేస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 31ని జారీ చేసింది.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

నవతెలంగాణ-చండూరు

మండలం లోని పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో రూపొందించిన "స్టడీ మెటీరియల్" ను నేడు కస్తూరి ఫౌండేషన్ సభ్యులతో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందని తెలిపారు.కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రములోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలల ను మరమ్మత్తులు చేసి, మౌలిక వసతులు కల్పించడం జరిగింది. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్లు సంపాదించి, వారి తల్లిదండ్రులకు వారి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని, కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నంటి నరేందర్ రెడ్డి, సమ్మిడి నవీన్ రెడ్డి, శ్రీ పెసర్ల హరీష్ ఇ రిగి శివ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాపోలు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు, గట్టుప్పల్ మండలాల మహాసభలు, కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-చండూరు

2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి చండూరు, గట్టుప్పల్ మండలాలకు నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు గారు మాట్లాడుతూ, విద్యాశాఖలో ఆగిపోయిన బదిలీలు మరియు పదోన్నతులు నూతన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనసాగించాలని మరియు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలని, మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న రెమ్యూనరేషన్ లను తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు మండలం అధ్యక్షులుగా యం.డీ ఖైరుద్దీన్ , ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షులుగా యాదయ్య, నారిమల్ల ప్రభావతి, కోశాధికారిగా కున్రెడ్డి సుధాకర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. గట్టుప్పల్ మండల అధ్యక్షులుగా బి పురుషోత్తం రాజు, ప్రధాన కార్యదర్శిగా దుర్గా నాగప్రసాద్ ఉపాధ్యక్షులుగా శివలీల, లు ఎన్నికయ్యారు. రెండు మండల శాఖలు రాభోవు కాలంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు సిహెచ్ రామలింగయ్య , నరసింహ, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొనినారు.

కేంద్ర పథకాలపై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్

భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం నకిరేకల్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రోగ్రాం సందర్భంగా ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కేంద్ర పథకాల బుక్ లెట్ ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పల్స శ్రీను గౌడ్ , నాయకులు వనం వేణు, మహిళ శ్రీనివాస్ నాగరాజు పురుషోత్తం , శరత్ కుమార్, సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్అదాలత్

- ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కోర్టులలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల ముగింపుకే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మిర్యాలగూడ కోర్టుల సముదాయంలో లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ సాధారణంగా కోర్టులో దాఖలైన కేసులు పారదర్శకంగా తీర్పులు ఇచ్చేందుకు సరైన సాక్ష్యాధారాలు సేకరణ, పత్రాల సమర్పణలో జాప్యం వల్ల ఫిర్యాదు చేసిన కక్షి దారులు, నిందితులు తీర్పు కొన్ని ఏళ్ల పాటు వేచి చూడాల్సి ఉంటుందని, న్యాయ అధికార సేవా చట్టం తీసుకు రావడం జరిగిందనీ, అప్పటినుండి లోక్ అదాలత్ లు నిర్వహిస్తూ కోర్టుల్లో పెండెన్సీ తగ్గించడమే కాక కేసుల్లో ఉన్న వారు ఆర్థికంగా, మానసికంగా ఊరట పొందుతున్నారని ఆయన అన్నారు. లోక్ అదాలత్ రాజీ అనంతరం మళ్లీ ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని, లోక్ అదాలత్ దే తుది తీర్పని ఆయన అన్నారు. లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుని ప్రశాంతంగా ఉండాలని కోరారు. అందరి సహకారంతో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ అన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎ.నర్సింహారావు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంక వెంకన్న, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు కుమార్ రెడ్డి, భవానీ, జ్యోతి, సుష్మిత, మల్లేష్, పరమేష్, ప్రభాకర్, రెడ్డిపల్లి సైదులు పాల్గొన్నారు.



కాలమాని ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి తన చాంబర్లో శనివా రం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్య సంవ త్సరంలో విద్యా ర్థులకు మరింత చేరువ అయ్యే విధంగా, మెరుగైన విద్యా ప్రమాణాలను నెలకొల్పుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కామర్స్ %డ% మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆకుల రవి, డా వెంకటరమణారెడ్డి, డా శ్వేత, డా లక్ష్మీ ప్రభ, డా జ్యోతి, శ్రీమతి జయంతి పాల్గొన్నారు.

సమస్యలను అడిగి తెలుసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఆర్డీఓ అమర్నాథ్ కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చైర్‌పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు అధ్యక్షతన, రాజస్వ మండల అధికారి అమర్నాథ్, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, స్థానిక వార్డు సభ్యులు నాయిని అరుణ పూర్ణచందర్ , కడారి ఉమాదేవి వినోద్ కుమార్ , చెన్న స్వాతి మహేష్ ఆధ్వర్యంలో వివిధ వార్డులలో వార్డు సభ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలందరు దరఖాస్తుల సమర్పించుకోవాల్సిందిగా కోరారు. విషయంలో ఏవేని సందేహాలు ఉన్న యెడల వార్డులలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్లలోని వార్డు అధికారులను అడిగి తెలుసుకోగలరని కోరారు.కౌంటర్లలో మీ యొక్క అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వార్డు సభ్యులు, వార్డు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని బసవపురం గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అమర్నాథ్ కంటి హాస్పటల్, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. అమర్నాథ్ కంటి హస్పటల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, హాస్పిటల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఆగేశ్వరరావు, అశోక్‌కుమార్, అమర్నాథ్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ అమరేందర్, స్టాఫ్ రామకృష్ణ, అనూష, ఆశ్రిన్, క్లబ్ సభ్యులు శెట్టి బాలయ్యయాదవ్, లక్ష్మణ్,శ్రీనివాసరావు నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ప్రజాపాలనను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు శనివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో, ఆలేరు మున్సిపాలిటీ 4 వార్డులో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్ర మాలలో కౌంటర్ల వారీగా దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని, వారికి ఏర్పాటు చేసిన వసతు లను పరిశీలిం చారు.ఈ. కార్యక్ర మాలలో ఆలేరు ఎంపీపీ అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ అనూరాధ, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ జానప్రకాశ్‌రావు, సర్పంచ్ లక్ష్మి ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ వి.శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, నాల్గో వార్డు కౌన్సిలర్ జి.సమంతారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటి చిన్న వెంకటరెడ్డి ,ఎంపీడీవో లాజర్ , సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, ఎంపీటీసీ నీతా రమణారెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం ,మాజీ సర్పంచ్ కందిమల్ల రేణుక శశి పాల్ రెడ్డి ,ఏదుల అజిత్ రెడ్డి, నీలకంఠం నరేష్, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నరసింహ, తెల్సూరి సైదులు, సాగర్ల నాగరా,జు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ-నకిరేకల్

పశ్చిమగోదావరి జిల్లా రామచంద్రపురం ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ ఫైనల్ టెస్ట్ లో నకిరేకల్ పట్టణానికి చెందిన ఎస్ పి ఆర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనిపరిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

నవతెలంగాణ

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకవీడు

ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పాలకీడు మండలం చెరువు తండా గ్రామంలో అధికారులతో కలిసి, ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, స్థానిక సర్పంచ్ కృష్ణ నాయక్ పాల్గొన్నారు. అర్హులైన వారికి ఐదు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు ఫారాన్నినింపి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ గ్రామ సర్పంచ్ దేవి కృష్ణ నాయక్, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ పిచ్చయ్య, బి ఎల్ ఓ వసుంధర, బానోతు సోమ్లా నాయక్ సైదా నాయక్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన బిరుదోజు సక్కుబాయి(74) పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. శనివారం దశదిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి సక్కుబాయి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన ఎలికట్టే గుర్వారావు గత సెప్టెంబర్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లగా శనివారం పసునూరు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, పసునూరు సర్పంచ్ పోగుల దివ్య గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ యుగంధర్, ముష్టిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి డి విజయశ్రీ,, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో న్యూఇయర్ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రస్తుత సంవత్సరాని(2023) కి వీడ్కోలు పలుకుతూ మరియు నూతన సంవత్సరాని (2024) కి స్వాగతం చెబుతూ స్థానిక హౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో చీర్స్ అండ్ క్లాప్స్ పేరు తో సాంస్కృతిక కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ కె.కె.జిన్సీ జయరాజన్ ఇతర అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నర్సరీ నుండి 5వ తరగతి పిల్లలు రంగు రంగుల దుస్తులతో వివిధ సాంస్కృతిక నృత్యాల తో స్టేజిని అలరించారు. ప్రైమరీ ఇంచార్జ్ మధునాయర్ ప్రస్తుత విద్యా సంవత్సరంకు సంబదించిన స్కూల్ ప్రగతి, విజయాల నివేదికను సమర్పించారు. వివిధ శ్రేణిలలో ప్రతిభ కనపర్చిన పిల్లలకు ప్రిన్సిపాల్ బహుమతులను అందించారు.

శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో న్యూఇయర్ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రం లోని శాంతి నీకేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు అధ్యక్షుతన వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ముందుగా నూతన సవంత్సర కేక్ కట్ చేసి విద్యార్థులుకు స్వీట్లు పంపిణి చేశారు.ఈ వేడుకలకు విద్యార్థుల తల్లి దండ్రులు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రిన్సిపాల్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, శంకర్, రమీజ, శ్రీ లక్ష్మి, అనిత, నవ్య, శివలీల, పుష్ప, శిరీష, రాణి, లావణ్య, సంధ్య, లలిత, మౌనిక, అపర్ణ తదితరులు ఉన్నారు.

హరిహరపుత్ర అయ్యప్ప పల్లకి సేవ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో శనివారం హరిహరపుత్ర అయ్యప్ప పల్లకి సేవ అయ్యప్ప మాలదారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం నుండి, అయ్యప్ప ఆలయ నిర్మాణ ప్రాంగణం, సన్నిధానం వరకు డప్పు చప్పులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు, మాలదారులు పాల్గొన్నారు.

లోయోలా టెక్నో స్కూల్లో మాక్ అసెంబ్లీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని లోయోలా టెక్నో స్కూల్లో శనివారం మాక్ అసెంబ్లీ సమావేశాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికార పక్ష సభ్యులుగా, సీఎం, రాష్ట్ర మంత్రులుగా, శాసన సభ్యులుగా వ్యవహరించగా, మరికొందరు విద్యార్థులు ప్రతిపక్ష శాసన సభ్యులుగా వ్యవహరించారు. సభలో శాసనసభ్యులుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు పలు సమస్యలపై ప్రశ్నలను వేయగా, రాష్ట్ర మంత్రులుగా వ్యవహరించిన విద్యార్థులు సమాధానాలిచ్చారు. పలుమార్లు ఈ మాక్ అసెంబ్లీలో సయితం అధికార, ప్రతిపక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో స్పకర్ గా వ్యవహరించిన విద్యార్థిని కల్పించుకుని సభను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ చైర్మన్ ఎన్ఎఫ్.సుందర్ రాజ్, ప్రిన్సిపాల్ జమీరుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ వ్యవస్థ, పాలన వ్యవస్థ, ప్రజాప్రతినిధుల విధుల నిర్వహణపై అవగాహన కల్పించేందుకుగాను ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సభలో చురుకుగా స్పందించి అభినయించిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు కిరణ్, వెంకన్న, శ్రవణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జానకి,లక్ష్మి, మధు, ఉష, సాలెహా, రాణి పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన కేంద్ర బృందం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మెల్లవాయి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని శనివారం ఎన్ క్యూ ఏ ఎస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్) కమిటీ సభ్యులు డా. శ్రీరామ్ మహంతి, రమ్మీష్ రామ్ నాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా రోజు వారిగా నమోదవుతున్న రోగుల వివరాలను, ఫార్మసీ, ల్యాబ్ సేవలను, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మరియు ధృవీకరించబడిన రికార్డులను తనిఖీ చేశారు. ఉప కేంద్రంలో అందిస్తున్న సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసి ఇంకొన్ని అందించవలసిన సేవలు, రికార్డు నిర్వహణ గురించి సలహాలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా. కృష్ణకుమారి, స్టేట్ క్వాలిటీ కోఆర్డినేయర్ వినయ్ సింగ్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సయ్యద్ ఇక్బాల్, డిపిఓ ఉమా, నాంపల్లి పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని నాంపల్లి ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎస్.కె అస్రాభి చాంద్ పాషా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యమైన సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బలంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించి టిఆర్ఎస్ ప్రభుత్వానికి సవాలు విసిరి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధిలో వెనకబడేయ్యబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

చామలకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం భువనగిరి ఎంపి టికెట్ ఇవ్వాలని గురజాల, తుడిమిడి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ నక్క శంకరమ్మ మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ మొదలు కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో 3 రాష్ట్రాలలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో నిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని, కిరణ్ కుమార్ రెడ్డి పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు.

అభయ హస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, సర్పంచ్ రత్నం పుష్పలత, ఎంపీటీసీ దుబ్బ పద్మ ప్రభుత్వ అధికారులు మరియు వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మర్రిగూడ

అభయస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా శనివారం మండలంలోని ఇందుర్తి,సరంపేట, కొండూరు, తమ్మడపల్లి గ్రామాలలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఇందుర్తి 289,సరంపేట 451,కొండూరు 382, తమ్మడపల్లి 320 దరఖాస్తులను స్వీకరించారు.గత మూడు రోజులుగా 4564 దరఖాస్తుల స్వీకరించినట్లు తాసిల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు,డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్,ఆర్ ఐ బషీర్, ఏపీయం సంకు హరి,ఎపీవో జి. వెంకటేశం,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ యశోద,పద్మ సర్పంచులు జంగిలి లక్ష్మీప్రసన్న రవి,మాధవి రమేష్,వెంకటమ్మ మధుకర్, ఎంపీటీసీ సరిత నగేష్,సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్నాటి శివరామకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన కర్నాటి శివరామకృష్ణను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పూలమాల శాలువాలతో సన్మానించారు. అనంతరం శివరామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియమించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ కు, నియమాకానికి సహకరించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోల వెంకన్న, ముదిరాజ్ బీసీ సంఘం నాయకులు శీను, రాజు, వెంకన్న, వేణు, యాదగిరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని నందికొండ మున్సిపాలిటీ ఆరో వార్డ్ కౌన్సిలర్స్ ఆదాసు నాగరాణి విక్రమ్ మరియు రమేష్ జి కోరారు.శనివారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 5,6 వార్డు ప్రజా పాలన కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్,ఐదో వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి, ప్రారంభించారు.అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, సాగర్ రెడ్డి, శివ కుమారు, విష్ణు, చుక్క నిర్మల, భాను, వెంకోజీ,మున్సిపాలిటీ సిబ్బంది,ఆరోగ్యశాఖ సిబ్బంది,పోలీస్ శాఖ,తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వయోవృద్ధుల సంఘ సమావేశం మాజీ జెడ్‌పిటి సిపానుగుల్ల అచ్చాలు అధ్యక్షతన శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ ఆఫీసు నందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామములో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు పెన్షన్, ఆరోగ్యశ్రీ కార్డులు ,ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, మండల కేంద్రాలలో విశ్రాంతి భవనము ఇవ్వాలని, వృద్ధుల సమస్యలను పరిష్కరించుటకు మండల కేంద్రంలో ప్రత్యేక అధికారిని నియమించాలని, వృద్ధుల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతి ముత్తిలింగం, జెల్ల సత్తయ్య, ఎం కృష్ణమూర్తి, వి సత్తయ్య, ఆనందం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు: సీఐ బిసన్న

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ బీసన్న మరియు ఎస్సై సంపత్ గౌడ్ హెచ్చరించారు. అనంతరం సిఐ బిసన్న మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలలో భాగంగా 31-12-2023 ఆదివారం రోజు రాత్రి సమయంలో పట్టణ ప్రజలు ఎవరు కూడా డి.జె సౌండ్ బాక్సులు పెట్టుటకు గాని మరియు మధ్య రాత్రి పార్టీ లు నిర్వహించుటకు అనుమతి లేదని మరియు ఎవరు కూడా రాత్రి సమయం లో తాగి న్యూసెన్స్ చేయరాదని ఎవరైనా ఇట్టి నిభంధనలను అతిక్రమించినచో వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడుతుందని కావున ప్రజలు సహకరించగలరని కోరారు.

పిట్టంపల్లిలో ప్రజాపాలన

నవతెలంగాణ-కట్టంగూర్

డిసెంబర్ 30బీ ప్రజా పాలనలో భాగంగా శనివారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి తీసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పనస సైదులు,మండల పంచాయతీ అధికారి మహ్మద్ అథర్ పర్వేజ్, టీమ్ సభ్యులు సుకన్య, ఏపీఎం వినోద, మండల కో ఆప్షన్ సభ్యులు జాని పాష, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, ఉప సర్పంచ్ గుండమల్ల సుమలత రామస్వామి, పంచాయతి కార్యదర్శి కె. పెద్దయ్య యాదవ్ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. 265 మంది చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.